# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి

ఆదివారం 19 జనవరి, 2025

సంపుటి : 03 / సంచిక : 352/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఇకపై ఆటలు చెల్లవు.. కొండపై టీటీడీ కొత్త టెక్నాలజీ..


58th SHOWROOM

Lalithaa® బంగారం • వజ్రం • వెండి

## మీ ఆశీస్సులతో మిర్యాలగూడలో !

## బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం

ఇకపై మిర్యాలగూడలో అధిక తరుగులో నగలు కొని డబ్బులు వృధా చేయకండి!

లలితాలో తక్కువ తరుగుకే నగలు కొని లబ్ధి పొందండి!

ఈరోజు (19-01-2025) సా॥ 3.30గం.లకు

18-1347, సాగర్ రోడ్, వైష్ణవి హోటల్ ఎదురుగా. ఫోన్: 89259 90413 / 14.

స్వాగతం.. సుస్వాగతం!

షోరూంను ప్రారంభించువారు



శ్రీ. కె రఘువీర్ రెడ్డి గారు,
ఎంపీ, నల్గొండ.



శ్రీ. బత్తుల లక్ష్మా రెడ్డి గారు,
ఎమ్మెల్యే, మిర్యాలగూడ.




శ్రీ. కె శంకర్ నాయక్ గారు,
కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, నల్గొండ.



శ్రీ. తిరునగరు భార్గవ్ గారు,
మున్సిపల్ ఛైర్మన్, మిర్యాలగూడ.



శ్రీ. మహ్మద్ ఇలియాస్ గారు,
వార్డు కౌన్సిలర్, మిర్యాలగూడ.




### కాస్త వినండి.. రెండు ముక్కలు మీతోటి..!

మిర్యాలగూడ మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు నమస్కారం. ఈ సంతోషకరమైన సమయంలో మీ కుటుంబ సభ్యుడిగా మీతో రెండు ముక్కలు చెప్పాలనుకుంటున్నా. మీకే తెలుసు బంగారం అంటే సాధారణమైన విషయం కాదు. నగలు కొనేటప్పుడు చాలా జాగ్రత్త అవసరం. అచ్చొచ్చిన చోటని, ఎన్నో సంవత్సరాలుగా ఒకే చోట కొంటున్నామనే ఉద్దేశంతో అధిక ధరకు, అధిక తరుగుకు నగలు కొనడం కరెక్టు కాదు. నేను పేదరికంలో పుట్టి పెరిగినందువల్ల డబ్బు విలువ నాకు బాగా తెలుసు. ఎన్నో ఏళ్లపాటు కష్టపడి సంపాదించిన డబ్బుతో మనం నగలు కొంటున్నాం కదండి. మరి అలాంటి డబ్బును వృధా చేయవచ్చా? తెలివైన నిర్ణయంతో నగలు కొనండి.

లలితా జ్యువెల్లరిలోనే నగలు కొనాలని చెప్పడం లేదు. లలితాలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్, ఫొటో తీసుకోండి. నాలుగైదు షోరూంలలో ధరలు పోల్చండి. ఎక్కడ ధర తక్కువో అక్కడే కొనండి. ఇలా పోల్చిచూడమని ఇతర నగల షోరూంలు చెప్పిన దాఖలాలు ఉన్నాయా?.. అదే మా పారదర్శకత ! మిర్యాలగూడ ప్రజలతో నాకు మరింత అనుబంధం ఉంది. తెలుగుతనం ఉట్టిపడే ఈ ప్రాంతంలో మా కొత్త షోరూంను ప్రారంభించడం ఆనందంగా ఉంది. సుస్వాగతం!

డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్

## ప్రారంభోత్సవ ఆఫర్

జనవరి 19 - ఫిబ్రవరి 28

**అన్ని బంగారు నగలపై**


మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా **2%** తగ్గింపు

**వజ్రాభరణాలు**

క్యారెట్‌కు రూ. **6000** తగ్గింపు

1 Carat = 200 Milligrams

బంగారు నాణేలు: **0%** తరుగు





### ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

వరంగల్ • మిర్యాలగూడ • నిజామాబాద్

హైదరాబాద్: సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి | చందానగర్ | సుచిత్రా సర్కిల్

లక్షలాది డిజైన్లు! | Customer Care: 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్

www.lalithaajewellery.com

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
4th ANNIVERSARY CELEBRATIONS



ఇకపై ఆటలు చెల్లవు.. కొండపై టీటీడీ కొత్త టెక్నాలజీ..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 19 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 352/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని
# ఆశిస్తున్నాం

- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్, నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి
- నాయకుడిగా, సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను ఎనలేనివి..
- నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించి తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చారు
- తెదేపాలో కోటి మంది సభ్యత్వాలు తీసుకోవడం గర్వకారణం
- తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని లోకేశ్ ఆకాంక్షించారు
- ఎన్టీఆర్ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు.
- ఎన్టీఆర్ అనేది ఒక.. ప్రభంజనం
- తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం... విశాఖ ఉక్కును కాపాడుకుంటున్నాం..
- తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నాం... త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం..
- తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు
- తెదేపాపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉంది : నారా లోకేశ్

2 లో

## 65 లక్షల కుటుంబాలకు పైగా...
# ఆస్తి కార్డులు..!!

నేడు మొత్తం 50 వేల గ్రామాల్లోని లబ్ధిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూరింది

వర్చువల్‌గా అందించిన ప్రధాని

- ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు..ఈ పథకం లక్షలాది మందికి ప్రయోజనాలు
- కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు..లబ్ధిదారులకు నా అభినందనలు..
- ఐదేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించింది
- ఇన్నేళ్లలో 1.5 కోట్ల మందికి స్వామిత్వ ఆస్తి కార్డులు పంపిణీ చేశాం
- ఈ రోజు మరో 65 లక్షల కుటుంబాలు ఈ కార్డులను పొందాయి
- గ్రామాల్లోని 2.25 కోట్ల మంది తమ ఇంటికి సంబంధించిన శాశ్వత ఆస్తి కార్డులు
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**దిల్లీ:** సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్‌డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్ పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు ఆస్తి కార్డులను పంపిణీ చేశారు. శనివారం వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. దాదాపు 65 లక్షల మందికి పైగా కార్డులు అందించారు. ఈ పథకం కింద దేశంలోని 10 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 230 జిల్లాల్లోని లబ్ధిదారులు కార్డులు అందుకున్నారు. గ్రామీణ ప్రజలకు సాధికారికత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. నేడు మొత్తం 50 వేల గ్రామాల్లోని లబ్ధిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూరింది. ఈసందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. "ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్షలాది మంది ఈ పథకం ప్రయోజనాలు పొందుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు. లబ్ధిదారులకు నా అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు. "ఐదేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇన్నేళ్లలో 1.5 కోట్ల మందికి స్వామిత్వ ఆస్తి కార్డులు పంపిణీ చేశాం. ఈ రోజు మరో 65 లక్షల కుటుంబాలు ఈ కార్డులను పొందాయి. దీంతో గ్రామాల్లోని 2.25 కోట్ల మంది తమ ఇంటికి సంబంధించిన శాశ్వత ఆస్తి కార్డులను పొందారు" అని ప్రధాని తెలిపారు. అనంతరం రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌కు చెందిన లబ్ధిదారులతో ప్రధాని మోదీ మాట్లాడారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం..
# అందరి బాధ్యత..!!

పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన పవన్

- పారిశుద్ధ్య తరలింపు వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు
- చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు
- ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలి
- పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది
- పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు
- పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు
- ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**గుంటూరు:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గుంటూరు జిల్లా నంబూరులో ఆయన పర్యటించారు. 'స్వచ్ఛత దివస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. పారిశుద్ధ్య తరలింపు వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. "ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకో వాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావా లని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు" అని పవన్ అన్నారు.


## నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన..
# మహనీయుడు ఎన్టీఆర్..!!

ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం..

- బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది
- అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం' అని నిరూపించిన
- మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందా
- తెలుగు జాతిని నంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నా..: ఏపీ సీఎం చంద్రబాబు

"ఎన్టీఆర్ ఒక పేరు కాదు.. ప్రభంజనం.. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం.. వెండితెరపై రారాజుగా వెలుగొందారు. రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లని నినదించారు. కోట్లాది హృదయాల్లో కొలువైన మా తాతగారే నాకు నిత్యస్ఫూర్తి" – మంత్రి నారా లోకేశ్

**అమరావతి:** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. "సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం" అని చంద్రబాబు 'ఎక్స్'లో పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. 'అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు



వచ్చిన అవకాశం' అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలిపారు.

"చరిత్రలో మరణం లేని నాయకులు కొందరే ఉంటారు. అలాంటి వారు నందమూరి తారక రామారావు. తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా జీవిస్తున్న వ్యక్తి అన్నగారు. గతేడాది ఇదే రోజు మాట్లాడాను. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అతిపెద్ద విజయం సాధించబోతుందని చెప్పాను. ఆ విజయం తర్వాత ఎన్టీఆర్‌కు భారత రత్న రావాలని కోరుకున్నాను. భారతరత్నకే అన్నగారు వన్నె తెస్తారు. రానున్న రోజుల్లో అది నిజం కావాలి"

**– ఏపీ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు**

విజయవాడలో ఎన్టీఆర్ విగ్రహానికి భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నివాళి అర్పించారు. ఎన్టీఆర్‌ది మరణం లేని జననం అని కొనియాడారు. ఏ రంగంలోకి వెళ్లినా ఆ రంగానికే వన్నె తెచ్చారని చెప్పారు. సినిమా చరిత్రకు కొత్త గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ తనకంటూ కొత్త చరిత్ర రాశారని వివరించారు. ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారని.. జన్మజన్మలకు ఆయన కుమార్తెగానే పుట్టాలని కోరుకుంటున్నట్లు పురందేశ్వరి తెలిపారు.

## ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు..
# తెలుగువారి ఆత్మగౌరవం

- తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్
- అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు ఎన్టీఆర్
- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబునాయుడు
- ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు
- పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం..పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్
- ఈనెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం..ఏ పని కావాలన్నా మెసేజ్ పెడితే చాలు
- మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు
- మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం : సీఎం చంద్రబాబు

**మైదుకూరు:** తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో



ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు అని పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లా మైదుకూరులో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగించా రు. "ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. తెలుగువారి ఆత్మగౌరవం. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం. ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్" అని చంద్రబాబు కొనియాడారు. "ఈ నెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం. ఏ పని కావాలన్నా ఒక మెసేజ్ పెడితే చాలు. మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు. మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

సూర్య



# ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్, నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి

**నాయకుడిగా, సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను ఎనలేనివి..**

**నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించి తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చారు...తెదేపాలో కోటి మంది సభ్యత్వాలు తీసుకోవడం గర్వకారణం**

**తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని లోకేశ్ ఆకాంక్షించారు...ఎన్టీఆర్ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. ఎన్టీఆర్ అనేది ఒక.. ప్రభంజనం**

**తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం... విశాఖ ఉక్కును కాపాడుకుంటున్నాం..తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నాం... త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం**

**తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు...తెదేపాపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉంది : నారా లోకేశ్**

**హైదరాబాద్:** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్, నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నాయకుడిగా, సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించి తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. తెదేపాలో కోటి మంది సభ్యత్వాలు తీసుకోవడం గర్వకారణమన్నారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని లోకేశ్ ఆకాంక్షించారు. "ఎన్టీఆర్ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. ఎన్టీఆర్



అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తుల్లో సమాన వాటా తదితర సంస్కరణలు తీసుకొచ్చారు. ఆయకు తప్పనిసరిగా భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం. తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం. విశాఖ ఉక్కును కాపాడుకుంటున్నాం. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నాం. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తెదేపాపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉంది" అని నారా లోకేశ్ తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇక లేనట్లే..

## అయితే స్టోరీ అంతటితో ముగియలేదు..!

**విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తారని గతంలో జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ యోచనను కేంద్రం విరమించుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం తదుపరి చర్యలు ఎలా ఉండబోతోందన్న సస్పెన్స్ కొనసాగుతోంది.**

ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్ అంశంగా మారిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ - RINL) ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఆ సంస్థను పునరుద్ధరించేందుకు ఉద్దీపన ప్యాకేజిని ప్రకటించడంపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దాదాపు రూ. 35 వేల రుణభారం, నష్టాలతో సతమతమవుతున్న ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ. 11,440 కోట్ల ప్యాకేటీ కేటాయించింది. ఈ మొత్తం సరిపోదని, ఇది మొదటి ప్యాకేజి మాత్రమేనని కేంద్ర మంత్రులు కూడా స్పష్టం చేశారు. అయితే మొదటి ప్యాకేజితో ఆగస్టు వరకు సంస్థలోని 3 బ్లాస్టింగ్ ఫర్నేస్‌లను పనిచేయిస్తూ పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యమని, తద్వారా సంస్థలను లాభాల బాట పట్టిస్తూ మెల్లమెల్లగా అప్పులు తీర్చుకుంటూ పోతూ గాడిలో పెట్టాలన్నది తమ లక్ష్యమని కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ టీవీ9తో తెలిపారు. పూర్తిగా 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన %=×చీూ%లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రైవేటీకరించాలని గతంలో నిర్ణయించిన కేంద్రం.. ఇప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకుందని స్పష్టమవుతోంది. వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకొస్తూ 3 చట్టాలను తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళన నేపథ్యంలో వెనక్కి తగ్గి.. ఆ చట్టాలను ఉపసంహరించుకోవడం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో రెండోసారి తన నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తగ్గినట్టయింది. అయితే కేంద్ర నిర్ణయంపై అసలు చర్చ వేరే ఉంది. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగ సంఘాలు.. వీలైతే సంస్థకు ఉద్దీపన ప్యాకేజి ప్రకటించి ఆదుకోవాలని, లేదంటే స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (%బూూ×బూ%)లో విలీనం చేయాలని డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం కూడా లాభాల్లో నడుస్తున్న సెయిల్‌లో విలీనం చేస్తుందనే అందరూ భావించారు. కానీ అందుకు భిన్నంగా ఉద్దీపన ప్యాకేజి ప్రకటించడంతో అసలేం జరుగుతుందో ఎవరికీ అంతుచిక్కడం లేదు.

**విలీనానికి సెయిల్ షరతులు..?**

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ. ఆ సంస్థ తీసుకునే నిర్ణయాలు స్టాక్ మార్కెట్లో కంపెనీ షేర్ విలువను ప్రభావితం చేస్తుంటాయి. ఏకంగా రూ. 35 వేల రుణభారం,




బకాయిలతో సతమతమవుతున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను సెయిల్ టేకోవర్ చేస్తే.. ఆ సంస్థ బ్యాలెన్స్ షీట్ ప్రభావితమవుతుంది. సంస్థ ఆస్తులు, అప్పుల్లో %=×చీూ% వాటా చేరుతుంది. తద్వారా %బూూ×బూ% షేర్ల విలువ పడిపోతుందని ఆ సంస్థ ఆందోళన చెందుతోంది. ఈ క్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ (%=×చీూ%)ను టేకోవర్ చేయాలంటే.. ముందు ఆ సంస్థ బ్యాలెన్స్ షీట్ సరిచేయాలని షరతు పెట్టినట్టు తెలిసింది. వాటిలో నష్టాలు, అప్పుల భారాన్ని తగ్గించాలన్నది మొదటి కండిషన్‌గా తెలిసింది. రెండోది.. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలని కూడా షరతు పెట్టినట్టు సమాచారం. ఎందుకంటే.. అక్కడ ఒక ఉద్యోగానికి నలుగురు (1:4) నిష్పత్తిలో నియామకాలు జరిగాయని.. ఉద్యోగుల భారం కూడా సంస్థ నష్టాలకు కారణమన్నది సెయిల్ అభిప్రాయంగా కనిపిస్తోంది. సెయిల్‌లో కూడా ఒకప్పుడు 2 లక్షల మంది ఉద్యోగులు ఉండేవారని, అప్పుడు సంస్థ ఉత్పత్తి సామర్థ్యం 12 మిలియన్ టన్నులు మాత్రమే ఉండేది. కానీ స్టీల్ రంగంలో ప్రైవేట్ సంస్థలు తక్కువ సిబ్బందితో ఎక్కువ ఉత్పత్తి సాధిస్తూ లాభాల్లో దూసుకెళుతుండడంతో.. సెయిల్ కూడా ఉద్యోగులపై కోత పెడుతూ వచ్చింది. స్వచ్ఛంద పదవీ విరమణ (VRS) సహా వివిధ మార్గాల్లో 2 లక్షల నుంచి ప్రస్తుతం అటూ ఇటుగా 50 వేల మందికి కుదించింది. అదే సమయంలో సంస్థ ఉత్పత్తి సామర్థ్యం 20 మిలియన్ టన్నులు దాటింది. అలా సెయిల్ లాభాల బాట పట్టింది. ఉద్యోగుల సంఖ్యను మరింత కుదించి 35 వేల మందికి తీసుకురావాలన్నది ఆ సంస్థ లక్ష్యంగా తెలిసింది. ఇలాంటి ప్రణాళికల్లో ఉన్న సంస్థ దాదాపు ఖాయిలాపడ్డ స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను నేరుగా టేకోవర్ చేస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన చెందింది. అందుకే ముందు సంస్థ బ్యాలెన్స్ షీట్‌ను సరిచేసి, ఉద్యోగుల సంఖ్యను తగ్గించి.. ఆపరేషనల్ ప్రాఫిట్‌లోకి తీసుకొస్తే అప్పుడు టేకోవర్ చేసే అవకాశం కనిపిస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఉన్న విస్తారమైన ల్యాండ్ బ్యాంక్ విలువను గణిస్తే.. ప్రస్తుతం ఎదుర్కొంటున్న నష్టాలు, అప్పుల కంటే ఎక్కువే. అయినప్పటికీ.. సంస్థను కాస్త సరిదిద్దిన తర్వాతనే టేకోవర్ చేయాలని సెయిల్ నిర్ణయించుకున్నట్టు తెలిసింది. సెయిల్ షరతులకు తగ్గట్టే ఓవైపు ఉద్దీపన ప్యాకేజితో పాటు మరోవైపు వీఆర్ఎస్ ద్వారా ఉద్యోగులు, కార్మికుల సంఖ్యను తగ్గించే చర్యలు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కనిపిస్తున్నాయి. అంటే.. విశాఖ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తులో సెయిల్‌లో విలీనమయ్యే అవకాశాలున్నాయని దీన్ని బట్టి అర్థమవుతుంది. కేంద్ర మంత్రుల మీడియా సమావేశంలో ఈ అంశంపై వారిచ్చిన సమాధానం కూడా ఇదే మాదిరిగా ఉంది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడమే నష్టాలకు కారణమన్న వాదనను తోసిపుచ్చుతూ.. సంస్థకు ఒడిశాలో క్యాప్టివ్ మైన్స్ (సొంత గనులు) ఉన్నాయని, కాకపోతే ఇప్పటి వరకు అక్కడ మైనింగ్ కార్యాకలాపాలు ప్రారంభించలేదని కేంద్ర మంత్రులు స్పష్టం చేశారు. ఏదేమైనా.. ఈ ఉద్దీపన ప్యాకేజితో సంస్థ మళ్లీ గాడిలో పడితే.. "విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు" భవిష్యత్తులో ప్రైవేటుపరం కాకుండా నిలదొక్కుకుంటుంది. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకోవాలని ఏ ప్రభుత్వమూ కోరుకోదు. పైగా ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే ఉద్దీపన్ ప్యాకేజీలు అంటే.. సామాన్య ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కట్టిన పన్నుల సొమ్మే అన్న విషయాన్ని సంస్థ ఉద్యోగులు, యాజమాన్యం మర్చిపోరాదు.

## ఇకపై ఆటలు చెల్లవు.. కొండపై టీటీడీ కొత్త టెక్నాలజీ..

# దళారుల బెడదకు చెక్..!

**తిరుమలలో విజిలెన్స్ వింగ్ కొరడా ఝులిపిస్తోంది. దళారీల దందాకు చెక్ పెడుతోంది. దళారీ వ్యవస్థతో మోసపోతున్న భక్తుల ఫిర్యాదుపై వరుస కేసులు నమోదు చేస్తోంది. విజిలెన్స్ నిఘాతో తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రక్షాళన కొనసాగుతోంది. తిరుమలలో భక్తులను మోసగిస్తున్న దళారీల దందాకు చెక్ పెడుతున్న విజిలెన్స్ వింగ్ టెక్నాలజీని వినియోగించి భక్తులను మోసగిస్తున్న దొంగల ముఠాల భరతం పడుతోంది.**

తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు.. ఆపద మొక్కుల స్వామి. అందుకే క్షణం పాటు వెంకన్న దర్శనం దొరికితే చాలు అన్నది భక్తుల ఆశ. అందుకే ఎన్నో వ్యయ ప్రయాసలు లెక్క చేయక శ్రీవారి దర్శనం కోసం పరితపిస్తారు. అయితే భక్తుల అవసరం తిరుమల కొండలో కొందరు దళారీలకు ఆదాయ వనరుగా మారిపోతుంది. భక్తులను దర్శనం వసతి కల్పిస్తామంటూ బురిడీ కొట్టించే కొందరు దళారీలు తిరుమల కొండపై దందా కొనసాగిస్తున్నారు. భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. భక్తులను వరుసగా మోసగిస్తున్న దళారీల భరతం పడుతున్న విజిలెన్స్ వింగ్ కొరడా ఝులిపిస్తోంది. ఇందులో భాగంగానే మూడ్రోజుల క్రితం ఇంటి దొంగల చేతివాటాన్ని గుర్తించింది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన నకిలీ టికెట్లతో భక్తులకు స్వామి వారి దర్శనం చేయించిన దళారీలను పట్టుకుంది. అనుమానంతో వైకుంఠ క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను విచారించిన విజిలెన్స్ వింగ్ ముఠా గుట్టురట్టు చేసింది. అగ్నిమాపక సిబ్బంది మణికంఠ సహాయంతో నకిలీ టికెట్లను తయారు చేస్తున్న వైనం బయట పెట్టింది. హైదరాబాద్, పొద్దుటూరు, బెంగళూర్ భక్తులు సుమారు 11 మంది నుంచి రూ 19 వేలు వసూలు చేసిన ఇంటి దొంగలను పట్టుకుంది విజిలెన్స్ విభాగం. తిరుపతికి చెందిన టాక్సీ డ్రైవర్లు శశి, చెన్నై జగదీష్, అగ్నిమాపక శాఖలో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ మణికంఠ, కౌంటర్ సిబ్బంది లక్ష్మీపతి, మరో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ భాను ప్రకాష్ లను విచారించిన విజిలెన్స్ వింగ్, తిరుమల 1 టౌన్ పీఎస్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తుండగా రెండ్రోజుల క్రితం తిరుమలలో మరో దళారీ దందా ను విజిలెన్స్ వింగ్ బయట పెట్టింది. దర్శనం, వసతి పేరుతో బెంగుళూరుకు చెందిన భక్తుల నుంచి రూ 1.31 లక్షలు వసూలు చేసిన వేణుగోపాల్ అనే దళారీ బాగోతాన్ని బయట పెట్టింది. భక్తుల నుంచి డబ్బులు కాజేసిన వేణుగోపాల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకోవడంతో మోసం వెలుగులోకి వచ్చింది. శ్రీవారి దర్శనం కోసం 16న బెంగళూరు భక్తులను తిరుమలకు రమ్మని చెప్పిన దళారీ వేణుగోపాల్ అసలు రంగు వాళ్ళకు కొండకు చేరాక బయట పడింది. మోసపోయినట్లు గుర్తించిన బెంగుళూరు చెందిన 7 మంది భక్తులు టీటీడీ ఉద్యోగి నంటూ పరిచయం చేసుకున్న వేణుగోపాల్ మోసగించినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది వద్ద మొరపెట్టుకున్నారు. ఈ మేరకు భక్తుల ఫిర్యాదుతో వెలుగులోకి వేణుగోపాల్ ఘరానా మోసం బయటపడగా ఈ మేరకు విజిలెన్స్ అదికారులు విచారణ చేపట్టారు. గతంలోనూ వేణుగోపాల్ ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు తిరుమల -1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయింది. ఇలా తిరుమలలో భక్తులను మోసగిస్తున్న దళారీల దందాకు చెక్ పెడుతున్న విజిలెన్స్ వింగ్ టెక్నాలజీని వినియోగించి భక్తులను మోసగిస్తున్న దొంగల ముఠాల భరతం పడుతోంది.



## ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన

# జూనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ..

**సీనియర్ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నటుడిగా, నాయకుడిగా, సీఎంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఎన్టీఆర్ ఘాట్ వద్దకు భారీ ఎత్తున అభిమానులు తరలివచ్చారు. 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ను సీఎం చేశారని అన్నారు.**



దివంగత సీఎం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులతో పాటు సినీ, రాజకీయ ప్రముఖులు హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళ్లు అర్పించారు. ఎన్టీఆర్ తెలుగుజాతి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారన్నారు బాలకృష్ణ. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇస్తే.. అవార్డుకే వన్నె వస్తుందన్నారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు. నటుడిగా, నాయకుడిగా, సీఎంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఈరోజు ఏపీ మంత్రి నారా లోకేష్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పంచనున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. బసవతారకం ఆసుపత్రిలో నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ కు నివాళి అర్పించనున్నారు.

తెలుగు వాడిని అని గర్వంగా చెప్పుకునే స్థాయికి తెలుగు జాతిని తీసుకువచ్చారు. ఎన్టీఆర్ చాలా మందిలో రాజకీయ ఆసక్తిని పెంచారు. ఆయన హయాంలో సాహసోపేతమైన పథకాలు ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ అందరి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. మండల వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చారు. మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన వాటా కల్పించారు. మూడు రూపాయలకే కిలో బియ్యం ఘనత ఆయనదే. ఏ పాత్రలో నటించినా దానికి జీవం పోశారు అని అన్నారు బాలకృష్ణ. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళి అర్పించిన లక్ష్మీపార్వతి కన్నీటిపర్యంతం అయ్యారు. తనను టీడీపీ నాయకులు మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఎన్టీఆర్ ఫ్యామిలీలో ఓ వ్యక్తినే కదా అని అన్నారు లక్ష్మీపార్వతి. ఆడవాళ్లను వేధించడం మంచిదా అని ఆమె ప్రశ్నించారు.

# సొంత అన్నను చంపిన తమ్ముడు

**పోలీస్ విచారణలో షాకింగ్ నిజాలు..**

**క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి.. వావి వరసలు మరచిపోయి, జంతువుల కన్న హీనంగా వ్యవహరిస్తున్నారు కొంతమంది జనాలు.. కుటుంబంలో ఏదైనా గొడవలు వస్తే కూర్చొని మాట్లాడు కోవాల్సిన వారు..ఒకరి పై ఒకరు దాడులు చేసుకొవడంతో పాటు.. హత్యలు చేసుకోవడానికి సైతం వెనుకాడడం లేదు.. ఇలాంటి ఘటనే ఇటీవలి కాలంలో మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది.**




మెదక్ జిల్లా శివ్వంపేట మండలం నానూ తాండాలో ఈ దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఇద్దరు అన్నదమ్ముల మధ్య గొడవలు ఉండడంతో అన్నకు తమ్ముడు విద్యుత్ షాక్ ఇచ్చి చంపేశాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో కరెంట్ షాక్ తగిలి చనిపోయాడని పోలీసులు భావించారు. శంకర్ మృతిపై అనుమానాలు ఉండడంతో తమ్ముడు గోపిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా పోలీసులే షాక్ తినే వాస్తవాలు బయటపడ్డాయి. నాను తండాలో నివాసం ఉండే చందర్ అనే వ్యక్తికి శంకర్,గోపి అనే ఇద్దరు కుమారులు..కాగా వీరిద్దరు గత కొంతకాలంగా గొడవపడే వారు..గతంలో చందర్ చిన్న కుమారుడైన గోపి ద్విచక్ర వాహనాల చోరీ విషయంలో చర్లపల్లి జైలుకు సైతం వెళ్లి వచ్చాడు..పెద్ద కుమారుడు శంకర్ కి గతంలో పెళ్లి కాగా ఒక కుమారుడు సైతం ఉన్నాడు..కాగా తరచూ భార్యతో గొడవపడే శంకర్ మొదటి భార్యను వదిలిపెట్టి, ఇంకో భార్యను పెళ్లి చేసుకున్నాడు..కాగా రెండో భార్య తమ్ముడు గోపితో చనువుగా ఉండడంతో తరచూ అన్నదమ్ముల మధ్య గొడవ జరిగేదని స్థానికులు అంటున్నారు.. కాగా అన్న శంకర్ గత కొద్దిరోజులుగా మద్యానికి బానిస అయి,ప్రతి రోజు ఇంట్లో గొడవ చేస్తున్నాడు అని,నిన్న కూడా మద్యం సేవించిన ఇద్దరు అన్నదమ్ములు కొద్దిసేపు వాగ్వాదానికి దిగడంతో ఇరుగుపొరుగు వారు నచ్చ చెప్పారు..అయితే ఆ గొడవను మనసులో పెట్టుకున్న తమ్ముడు గోపి..అర్థరాత్రి నిద్రిస్తున్న అన్న శంకర్ కి, ఇంట్లో కరెంటు బోర్డు నుండి కరెంటు వైర్ తీసి,దానితో అన్న శంకర్ కాలుకు ఒకవైరుని, మరో వైర్ ను చేతుకు చుట్టి షాక్ పెట్టి అక్కడి నుండి పరారయ్యాడు..శంకర్ అరుపులు విని గమనించిన తండ్రి చందర్,గట్టిగా అరుపులు వేయడంతో తండావాసులు వచ్చి చూడగా, శంకర్ అప్పటికే కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు గుర్తించారు..దీనితో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడు గోపి కోసం గాలింపు చేపట్టారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటనపై

# ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు..!

**తిరుమలలో ఉత్తర ద్వార దర్శనంతో మోక్షం పొందాలన్న భక్తుల కోరిక ప్రాణాల మీదికి తెచ్చింది. చిన్న పొరపాటే ఈ ఘోరానికి కారణమైంది. అధికారి అనాలోచిత చర్య ఆరునిండు ప్రాణాలను బలితీసుకుంది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం జుడీషియల్ ఎంక్వైరీకి ఆదేశించింది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పిల్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది.**

తిరుపతిలో జరిగిన తొక్కిసలాట, భక్తుల మృతి వ్యవహారంపై న్యాయ విచారణకు ఆదేశించాలని వేసిన పిల్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విచారణ చేపట్టింది. రాష్ట్ర గవర్నర్



కార్యదర్శిని, రాష్ట్ర ముఖ్యమంత్రినిఈ కేసులో ప్రతివాదులుగా చేర్చడంపై ఏపీ హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తొక్కిసలాట ఘటనకు వారు ఎలా బాధ్యులవుతారని ప్రశ్నించింది. ప్రభుత్వం తరఫున ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు ప్రతివాదులుగా ఉన్నారని హైకోర్టు గుర్తు చేసింది. రిజిస్ట్రీ సూచించిన విధంగా గవర్నర్ కార్యదర్శి, ముఖ్యమంత్రి పేర్లను ప్రతివాదుల జాబితా నుంచి తొలగించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. రిజిస్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలకు కట్టుబడి తదనుగుణంగా వ్యాజ్యంలో సవరణలు చేయాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. విచారణను వచ్చే బుధవారం, జనవరి 22వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ కుంచం మహేశ్వరరావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్... కార్యక్రమలో పాల్గొన్న మువ్వా

### స్వచ్ఛభారత్ కలను సాకారం చేసుకుందాం..మువ్వా

**ఎటపాక జనవరి 18 సూర్య న్యూస్ :** స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ కలను సాకారం చేసుకుందామని అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీను అన్నారు. కార్యదర్శి మువ్వా శనివారం ఎటపాక మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మువ్వా శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ పరిశుభ్రత కార్యక్ర మాలు, అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్‌ను విజయవంతం చేయాలని అన్నారు స్వచ్ఛతా హీ సేవలు పై ర్యాలీ నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1లోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా శుభ్రం చేయాలన్నారు. అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రలకు సన్మానం ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుబ్బారావు,ఎంపిడిఓ ,మాజీ జెడ్పిటిసి రవి కుమార్ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు ,మురళి రాంబాబు విఆర్వో రామకృష్ణ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కోటి సభ్యత్వాలు అంటే... కోటి మంది సైనికులు ఉన్నట్టే


**దేవరపల్లి జనవరి 18 సూర్య న్యూస్** కోటి సభ్యత్వాలు అంటే కోటి మంది సైనికులను కలిగి ఉన్నట్టే ఇది తెలుగుదేశం పార్టీ సాధించిన రికార్డు ఇందులో నమోదైన ప్రతి సభ్యత్వం వెనుక పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పట్టుదల ఉంది.ప్రోత్సాహం ఉంది కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు ఉన్నాయి. ఈరోజు పార్టీకి, కార్యకర్తకు మధ్య ప్రధానమైన అనుసంధాకర్తగా లోకేష్ నిలిచారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా మొదటగా గుర్తొచ్చేది లోకేష్ అందుకే ఆయన పిలుపును అందుకుని ప్రతి కార్యకర్త చాలా కష్టపడి పార్టీని ఇంటింటికీ తీసుకువెళ్లారు. సభ్యత్వాలను నమోదు చేయించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ స్వయంగా ఫోన్ చేసి లోకేష్ స్ఫూర్తిని నింపారు. ఫలితంగా ఈ కోటి సభ్యత్వాల రికార్డును సాధించాం.సరిగ్గా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సమయానికి ఈ రికార్డును సాధించడం అంటే... లోకేష్ నేతృత్వంలో కార్యకర్తలందరూ కలిసి ఇది ఆ మహానుభావునికి అర్పించిన ఘన నివాళిగా భావిస్తున్నాం.




## వైసిపి నుండి టిడిపిలోకి 100 మంది చేరికలు

### తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి


**మంత్రాలయం జనవరి 18 సూర్య న్యూస్** మండల పరిధిలో ని సూగురు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ ఈరన్న, మాజీ గొర్రెలు పెంపకదారుల సంఘం చైర్మన్ నాగేంద్రప్ప, రజకుల సంఘం నాయకులు భీమేష్ ,తో పాటు 100 మంది మరియు మంత్రాలయం టౌన్ లో మొడి హనుమంతు, తిక్క స్వామి 15 కుటుంబాలు వైసిపి కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. వారికి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ,మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీ లోకి ఆహ్వానించారు అనంతరం పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేస్తూన్న మంచి పనులు, అభివృద్ధి చూసి కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కార్యకర్తలకు అండగా ఉండే విధానం చూసి తెలుగుదేశం పార్టీ లో చేరినాం అని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అడుగు జాడలో నడుస్తాం అని వారు అన్నారు అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో చేరిన వారందరికీ మేం అండగా ఉంటాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యల్లారెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, యువ నాయకులు మాధవరం క్రిష్ణా మోహన్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, పవన్ కూమార్, టిడిపి లో చేరిన వారు సూగురు బసవరాజు, అంజినప్ప, వీరనాగుడు, దేవేంద్ర, అయ్య ళప్ప, ముక్రప్ప,తరసాలి ,సుర్యప్రకాష్, నరసింహులు , నాగరాజు,తోటయ్య,నవిన్, మహ బూబ్‌బాషా,మంత్రాలయం మహేష్,రాముడు,గురురాజా, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.





## మాజీ సీఎం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి

**విడవలూరు జనవరి 18 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ముదివర్తి గ్రామంలోఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ సీఎం నందమూరి తారక రామారావు 29వవర్ధంతి సందర్భంగా నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్కే రఫీ ఆధ్వర్యంలో అల్పాహార విందు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రఫీ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుఎన్నో మంచి కార్యక్రమాలు చేశాడని ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాడని అన్నారు ఇంత మంచి వ్యక్తిని ఇక చూడబోమ్మని తెలిపారు మా గుండెల్లో ఎప్పుడు స్థిర సాయిగా ఉంటాడని అన్నారు పేదలకు బడుగు బలహీన వర్గాలకు మంచి చేయూతగా నిలిచారని రాజకీయంగా ముందుకు నడిపించాడని అలాంటి గొప్ప వ్యక్తికి భారతరత్న ఇవ్వకపోవడం మా అభిమానులకు చాలా బాధాకరంగా ఉందని అన్నారు ఇకనైనా ప్రధానమంత్రి గాని, ముఖ్యమంత్రి గానినందమూరి తారక రామారావుకి భారతరత్న ఇవ్వాలని నందమూరి రామారావు అభిమానులుగా మేము కోరుకుంటున్నాంఅలాగే. ఈ కార్యక్రమంలోఎస్ కే రఫీ,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

**మహానంది జనవరి 18సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దేవుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మహానంది మండలం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు గంగ కాలు సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు మాట్లాడుతూ.. తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అదేవిధంగా, ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం మండల నరాల మౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ, కొత్తగా రాజకీయాల్లోకి అడుగులు వేస్తున్న యువతకు ఎన్టీఆర్ ఒక మార్గదర్శి అని, వారి ఆశయాలు, ఆలోచనలు ఎప్పుడు ప్రజల అభివృద్ధికే అని ఆయన అన్నారు. అలాగే, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి యువతరం ముందు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షులు చింతం క్రాంతి కుమార్, జనార్దన్ రెడ్డి, ఆర్ఎస్ శ్రీనివాసులు, హరి ప్రసాద్ చౌదరి, నాగరాజు, సుదర్శన్ రెడ్డి , చిన్న కాశయ్య, పాశం వెంకటరాజు, హరి ప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత

**మహానంది జనవరి 18సూర్య న్యూస్:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఎంపీడీవో మహమ్మద్ దౌలా పేర్కొన్నారు.శనివారం గాజులపల్లి గ్రామంలో స్వచ్ఛతాహి సేవా,స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటూ, మనచుట్టుప్రక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డి నాగేంద్రుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్ , టీడీపీ నేతలు, ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్నతో

## మర్యాద పూర్వక భేటీ

**గుంతకల్లు జనవరి 18 సూర్య న్యూస్ :** పట్టణంలో యువశక్తి ఎడ్యుకేషన్ సొసైటీ కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్నను ఇన్స్టిట్యూట్ పూర్వ విద్యార్థి ఆకాష్ మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 13 సంవత్సరాల క్రితం ఇదే ఇన్స్టిట్యూట్ లో కంప్యూటర్ శిక్షణ ను పూర్తి చేసుకుని ప్రస్తుతం హైదరాబాద్ లో ఇన్ఫోసిస్ కంపెనీ లో పని చేస్తున్నాను అని ఆకాష్ వివరించాడు.అపుడు మాకు ఇన్స్టిట్యూట్ లో మీరు నేర్పిన కంప్యూటర్ స్కిల్స్, మోటివేషన్ స్కిల్స్ , కమ్యూనికేషన్ స్కిల్స్ వలన ఈరోజు నేను ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణమైన సంస్థ డైరెక్టర్ జయన్న కి మరియు సంస్థ కు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.అదేవిధంగా సుగుణాలలో మేటి,తన జ్ఞానాన్ని ఎప్పుడూ విద్యార్థుల వికాసం కోసం పాటు పడుతూ ఎంతోమంది విద్యార్థులుకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి హృదయాలలో శాశ్వత స్థానం పొందారని కొనియాడారు.ఎంతో మంది నిరుద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ, క్రమశిక్షణ ను నేర్పిన శిక్షకుడివి.. విచక్షణ చెప్పే దీక్షుకుడివి.. స్వార్థం లేని సంస్కారివి.. మేధస్సు ను పెంచే పెన్నిధివి...ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను పొందిన సంస్థ డైరెక్టర్ జయన్న ని ఆదర్శంగా తీసుకుని నా వరకు ఏదైనా అవసరం ఉంటే విద్యార్థులకు మరియు సంస్థకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని పూర్వ విద్యార్థి ఆకాష్ తెలిపారు. ఎంత పై స్థాయి కి ఎదిగినా చాలా సంవత్సరాలు తరువాత గుర్తు పెట్టుకొని వచ్చి కలసినందుకు సంస్థ డైరెక్టర్ జయన్న సంతోషం వ్యక్తం చేశారు.



## వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్యాకేజి హర్షదాయకం

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి18 సూర్య న్యూస్ :** వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ప్రకటించి నందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్ర ప్రదేశ్ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తెలియ జేసారు..విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు అని ప్రకటించిన కేంద్ర మంత్రి కుమారస్వామి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం.స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ కోసం చంద్రబాబు నాయుడు బాగా కష్టపడ్డారు.ఎన్నికల ముందు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కాపాడుతామన్న కూటమి ప్రభుత్వా హామీని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సాధించిన కూటమి ప్రభుత్వ సారథి చంద్రబాబు నాయుడుకు కూడా రఘురామ్ కృతజ్ఞతలు తెలియజేసారు.



## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమం

**హిందూపూరం జనవరి 18సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ప్రతిష్టాత్మక కార్యక్రమం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూ పురంలో ఈ కార్యక్ర మాన్ని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ ,కౌన్సిలర్లు, ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు వార్డుల పరిధిలోని నాయకులు పాల్గొన్నారు. ఉదయం ఏడు గంటలకు స్థానిక రహమత్ పుర్ సర్కిల్ నందు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇందులో భాగంగా ప్రతినెలా మూడో శనివారం నాడు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆ రోజున మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలతో మమేకమై ఆయా వార్డు పరిధిలో పరిశుభ్రతకు పాటుపడాలని తెలిపారు. వీధులు శుభ్రం చేయడం రోడ్డుపక్కల పిచ్చి మొక్కలు తొలగించడం తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం .అదేవిధంగా చెత్తాచెదారంపై ప్రజలకు తెలియజేపి చెత్తను చెత్త బండిలోకి అందించే విధంగా ప్రజలకి తెలియ చెప్పాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రజారోగ్యాన్ని కాపాడమే పరమావిధిగా అందరు కలిసి ముందుకు నడవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మోహన్ శాంతి, ఇన్స్పెక్టర్లు శంకర్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, మంజుల, అయుబ్, ఆదిల్, నాయకులు పాల్గొన్నారు.



### ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వా లక్ష్యం

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

### సమిష్టి కృషి వల్లే స్వచ్ఛ భారత్ సాధ్యం

### కణితి మధు తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీసెల్ అధ్యక్షులు

**ఎటపాక జనవరి 18 సూర్య న్యూస్ :** ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లక్ష్మీపురం సెంటర్లు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కనితి మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమాన్ని చేయాలని ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని తమ గ్రామాలలో తమ నివాసాలలో పరిశిరాల పరిశుభ్రత లక్ష్యంగా ఉండాలని రాష్ట్రం ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.పరిశీరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉండేటి వెంకన్న గ్రామ కమిటీ అధ్యక్షులు టిడిపి నాయకులు వాసంశెట్టి రామకృష్ణ, భాగ్యమ్మ బాబురావు, కరీం నాగయ్య,సచివాలయ సిబ్బంది.అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్స్ పారిశుద్ధ్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి

**పులివెందుల జనవరి 18 సూర్య న్యూస్:** పులి వెందుల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇచ్చిన స్ఫూర్తి తరతరాలుగా తరగని వెలుగై నిలుస్తుందని, తెలుగు జాతి కీర్తి కిరీటం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజ ెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ జోగిరెడ్డి మండలనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు

### ప్రభుత్వ వైద్యశాల నందు పాలు బ్రెడ్లు పంపిణీ

**పామిడి జనవరి 18 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి గుంతకల్ నియోజకవర్గం శాసనస భ్యుడు గుమ్మను రు జయరాం మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో ఉన్నటువంటి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించి ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇక పురుషుడు నందమూరి తారక రామారావు రాజకీయంగా బడుగు బలహీన వర్గాలు అందరూ కలిసికట్టు ఉండేందుకే నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారు గతంలో కాంగ్రెస్ పార్టీ అవినీతి చూడలేక ఆంధ్ర రాష్ట్రంలో పార్టీ స్థాపించి అందరికీ చైతన్యం కలిగించిన మహానుభావుడు ఎప్పటి కలియుగ రాముడుగా కృష్ణుడుగా అందరిలో మైమరిపించిన సినీ నటుడే కాక రాజకీయ జీవితంలో కూడా తనదైన ముద్ర వేసుకొని ఇప్పటికి కూడా తెలుగుదేశం పార్టీలో ఉన్న కార్యకర్తలు ఏ పార్టీకి లేరు పేద ప్రజల కోసం రెండు రూపాయలు కిలో బియ్యాన్ని పథకం తెచ్చిన మహానుభావుడు ఎవరైనా ఉన్నారంటే నందమూరి తారక రామారావు మాత్రమేనన్నారు ఎందుకంటే పేద ప్రజల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా జింకల సంజీవ కరూర్ శివశంకర్, సుంకప్ప, నల్లబొతుల శ్రీనివాసులు, శ్రీ రాములు,కుమార్ ,నాలుగో వార్డ్ రవి ,రంగనాయకులు, శివారెడ్డి,బాబావలి, ముని దాస్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






సూర్య

ఆదివారం 19 జనవరి, 2025

## కూరపాటి శ్రీను ఆధ్వర్యంలో...
# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి




**అశ్వాపురం జనవరి 18 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని హెచ్ డబ్ల్యు పి ఎం కాలనీ గేటు ఎదురుగా టి ఎన్ టి యు సి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు ఈ సందర్భంగా కూరపాటి శ్రీను మాట్లాడుతూ ఎన్టీ రామారావు చాలా గొప్ప వ్యక్తిని తాను సినీ రంగానికి, రాజకీయ రంగానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడినారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం టిడిపి మండల అధ్యక్షులు తుళ్లూరు ప్రకాష్, టిఎన్టియుసి జనరల్ సెక్రెటరీ రాయల రాజేష్, %ంన్% పిచెశ్వర్ రావు, గంజి బాబు, రాయల భాస్కర్, కందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతే ప్రగతికి తొలి మెట్టు

**దేవనకొండ జనవరి 18 సూర్య న్యూస్:** పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం అందరి బాధ్యత అని ఎంపీడీవో గౌరీ చరిత, టిడిపి సీనియర్ నాయకులు బడి గింజల రంగన్న,



ఆకుల వీరేష్, సుభాన్ అన్నారు. స్థానిక బస్టాండ్ పరిసరాలలో శుభ్రత గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి పరిస్థితుల్లో శుభ్రత గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మలకన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, వెంకట స్వామి గౌడ్, ఆకుల సిద్ధ,భాస్కర్, మాల బండ్లయ్య, సుభాన్, రాజా సాహెబ్ ఐటీడీ రామంజి, టగోట మురళి, వరిముక్కల నాగేశ్వరరావు, టీవీ రామంజిని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి


**చిలమత్తూరు జనవరి 18సూర్య న్యూస్ :** యుగపురుషుడు,విశ్వ విఖ్యాత నటసార్వభౌమ,పద్మశ్రీ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి



తారకరామారావు వర్ధంతి సందర్భంగా చిలమత్తూరు మండల కేంద్రం లో నున్న ఎన్. టీ. ఆర్.. విగ్రహం వద్ద కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మండల ఏరియా వైద్యశాలలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానరు .ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది.'సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది...స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త...స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో... "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మానీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని...తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. కోట్లాది హృదయాల్లో కొలువైన నందమూరి తారక రామారావు గారే నాకు నిత్యస్ఫూర్తిఅని . తన నటన కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్ గారిదే. నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం 8 నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారని . మహిళాలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించి వారికి ఆర్థిక సామాజిక గౌరవం కల్పించి మహిళ సంక్షేమం కొరకు విశేష కృషి చేసారు. 2 రూ.లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థ ను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడై నందమూరి తారక రామారావు నిలిచారని కన్వీనర్ రంగా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వార్థప్ప, నందిశాప్ప, గౌరి శంకర్, బాలాజీ,అంజినప్ప, నరేంద్ర, సూరి, నాగరాజు, రామాంజి,నాగేంద్ర, శివప్ప, నారాయణ స్వామి, నరేష్,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

**దేవనకొండ జనవరి 18 సూర్య న్యూస్:** దేవాదాయ,ధర్మదాయ మరియు వివిధ ట్రస్ట్ భూములలో సాగు చేసుకుంటూ కౌలు రైతు కార్డు పొందిన ప్రతి రైతుకు సొంత భూమితో





సంబంధం లేకుండా బ్యాంకులలో రుణాలు మంజూరు చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.తిమ్మయ్య, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షుడు వై.కండప్ప డిమాండ్ చేశారు. దేవనకొండ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కౌలు రైతులతో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.కౌలు రైతులను ఆదుకోలేని పక్షంలో బ్యాంకుల ముందు ఆందోళన చెపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు వై.శేఖర్, కృష్ణ, మనోహర్, కవులన్న,పటేల్, రామంజి, రఫీ, నరేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా నైరుతిరెడ్డి
# ఆర్గనైజేషన్ సెక్రటరీగా కత్రిమల చెన్నకేశవరెడ్డి

### కలిసికట్టుగా పనిచేయండి నూతన కమిటీసభ్యులు పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

**పామిడి జనవరి 18 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్జగన్ నూతన జిల్లా కమిటీ ఏర్పరచిన సంగతి అందరికీ తెలిసిన అందులో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం చెందిన నైరుతి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా పామిడి మండలం కత్రిమల గ్రామానికి చెన్నకేశవరెడ్డికి ఆర్గనైజేషన్ సెక్రటరీగా పదవి వరించిన సంగతి అందరికీ తెలిసిందే అందులో భాగంగానే శనివారం నూతనజిల్లా కమిటీ సమావేశంలో నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గుంతకల్లు నియోజక వర్గం లో పార్టీ స్థాపించినప్పటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా ఉన్నారు నియోజకవర్గంలో చాలా అతి తక్కువ ఓటుతో ఓడిపోయాము ఈసారి ఎలాగైనా కలిసికట్టుగా పనిచేస్తే మనమందరం మనము నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలబడితే చాలు కచ్చితంగా మనమే మన కార్యకర్తలకు బలంగా నిలబడాలన్నారు అనంతరం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కత్రిమల చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ఆదుకోవడానికి మేమున్నామన్నారు పామిడి




మండలంలో ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చిన ఎవరు ప్రతి ఒక్క కార్యకర్త కోసం నేనున్నానని చెన్నకేశవరెడ్డి ముక్తగతంతో తెలియజేశారు. ఎందుకంటే నన్ను నమ్ముకుని పార్టీలకతీతంగా చాలామంది ఉన్నారు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసే గొడవలు లేకుండా సామ్రక్షంగా పనిచేస్తే ఎన్ని పోలీసులు కేసులు పెట్టిన భయభ్రాంతులను గురి చేసిన ఎవరు అదేరపడకండి అండగా నేనుంటానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి,



రామచంద్ర,చుక్కల సూరి ,చంద్రశేఖర్ రెడ్డి నీలకంత రెడ్డి,మనోహర్ రెడ్డి బాబాసాహెబ్,జనార్దన్ రెడ్డి,సాకే ఓబ్లేస్, ధనుంజయ రెడ్డి,సుధాకర్,కాసిం, రామ్మోహన్ రెడ్డి,నరసింహ,పుల్లయ్య,శివ యాదవ్,గొర్ల సుంకన్న,గోపాల్ బాలకృష్ణ, రమేష్, సురేంద్ర,రమేష్ బాబు, హరి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి


**ఎటపాక జనవరి 18 సూర్య న్యూస్ :** యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా



ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో ఆమహనీయునికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం..అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని నినదించారు. కోట్లాది హృదయాల్లో కొలువైన నాయకుడు ఎన్టీరామారావు అని పేర్కొనరు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీను , ఎటపాక సర్పంచ్ కారం. వెంకటేశ్వర్లు ,ఎక్స్ జడ్పీటీసీ గోడేటి రవికుమార్ అనుగోజు మురళి.దాడి ప్రవీణ్. గోసుల.వీర్రాజు సుపులేటి. రాంబాబు,మువ్వ రాము మువ్వ. సందీప్ పెద్దినేని వెంకటేశ్వర్లు.ఊకె.ముత్తయ్య సత్యనారాయణ రమేష్ సామ్య శంకర్ రవి నాయక్,రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పులివెందులలో ఎన్టీఆర్ ఘన నివాళి అర్పించిన
# భూమిరెడ్డి ఉమాదేవి

**పులివెందుల జనవరి 18 సూర్య న్యూస్:** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం



పులివెందులలో పట్టణంలోని తన నివాసంలో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ పేదవాడికి పట్టడంత అన్నం పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ పేదవాడికి కూడు గూడు గుడ్డ అందించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మైసూర్ రెడ్డి, పట్టాల బాబు రెడ్డి, మహేశ్వర్ రెడ్డి మరి కొంతమంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అంజన్న స్వామికి ప్రత్యేక పూజలు

**పులివెందుల జనవరి 18 సూర్య న్యూస్:** పులివెందల పట్టణ సమీపంలోని పార్నపల్లి రోడ్ లో ఉన్న కోతి సమాధి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆంజనేయస్వామిని పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు, ప్రత్యేక అలంకారణలో ఉన్న అంజన్నను భక్తులు దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు, అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



## ఆదోని లో భుకబ్జాదారులపై...
# ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలి

**: మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఏ. నూర్ అహమ్మద్**

**ఆదోని జనవరి 18 సూర్య న్యూస్ :** ఎమ్మెల్యే పార్థసారథి హయాంలో జరుగుతున్న భూకబ్జాలు మరియు అవినీతి ఆరోపణలపై విచారణ చేయించాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విద్యాశాఖ మంత్రి లోకేష్ కి లేఖలు రాయడం జరిగింది అని ఎమ్మెల్యే పార్థసారథి పాలనలో జరుగుతున్న వరుస భూకబ్జాలు అవినీతి ఆరోపణలతో కూటమి




ప్రభుత్వానికి తలవంపులుగా మారింది అని .అదేవిధంగా ప్రజలకు రియల్ ఎస్టేట్ రంగము మరియు అనుసంధాన రంగాలు, వ్యాపారాలు దెబ్బ తినడంతో వ్యాపార మరియు ఉపాధిఅవకాశాలుదెబ్బతింటున్నాయి అని అన్నారు.చివరికి ఈ పరిణామాలు ఆదోనిలో ప్రజల జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తున్నాయి అని అన్నారు. అదేవిధంగా రెండవ లేఖలో కూడా గత వైసిపి ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అరాచకాలు, భూకబ్జాల ఆరోపణలపై ప్రత్యేక విచారణ బృందం(సిట్) ఏర్పాటు చేయాలని, ఫిర్యాదు చేయడం జరిగిందిఅని అన్నారు . సిట్ ఏర్పాటు చేస్తే బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేసే అవకాశం ఉంది అని తద్వారా బాధితులకు టిడిపి కూటమి ఆధ్వర్యంలో న్యాయం జరిగే అవకాశం ఉంది అన్నారు . సిట్ ఏర్పాటు ఆదోని ప్రజల చిరకాల వాంఛ అని లేఖలో తెలియజేయడం జరిగింది.ఆదోనిలో నీతి,నిజాయితీ గల పాలన ఏర్పాటు చేసి అవినీతిపరులను శిక్షించడం ద్వారా ఆదోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,విద్యాశాఖ మంత్రి లోకేష్ కి లేఖలలో విజ్ఞప్తి చేయడం జరిగింది అని అన్నారు.ఆదోనిలో చంద్రబాబు మార్కు పాలనతో ఆదోని ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎం హెచ్ పి ఎస్ ఆశిస్తుంది అని అన్నారు.కూటమి ప్రభుత్వము దిగ్విజయంగా కొనసాగేందుకు ఎం.హెచ్.పి.సమితి తమవంతు కృషి చేస్తుందని మనవి చేసుకుంటున్నాము అని అన్నారు.

## అన్నా ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన...
# మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం జనవరి 18 సూర్య న్యూస్ :** మానవ సేవే మాధవ సేవ అంటు అన్నా ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా



వృద్ధశ్రమంలో వృద్ధులకు అన్నదానం మరియు దుప్పట్లు అందజేత మంత్రాలయంని గ్రీన్ అండ్ క్లీన్ నియోజకవర్గంగా మార్చడానికి స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని అధికారులతో ప్రారంభించిన టిడిపి ఇంచార్జ్ మంత్రాలయం మండల కేంద్రంలోలోని అన్నా ఎన్టీఆర్ 29వవర్ధంతి పురస్కరించుకొని మొదట అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించిన మంత్రాలయం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి మరియు వారి తనయులు నవయువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి పాల్గొ



న్నారు. అనంతరం అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు దుప్పట్లు మరియు భోజనాన్ని ఏర్పాటు చేసి తన సేవ దృక్పథాన్ని చాటుకున్నారు. ఆ తర్వాత జరిగిన ప్రభుత్వ కార్యక్రమం ""స్వచ్ఛత దివాస్""లో పాల్గొని మంత్రాలయంని క్లీన్ అండ్ గ్రీన్ నియోజకవర్గంగా ఏర్పర్చుకోవడం మనందరి బాధ్యత అంటూ అధికారులు నాయకులు కార్యకర్తలతో పాటు రోడ్లను క్లీన్ చేసి ఇది మన బాధ్యత అంటూ అందరికీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల నాయకులు సింగరాజుహళ్లి మాజీ సర్పం




చ్ గోపాల్ రెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి ఆర్. లక్ష్మయ్య , జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ ,,టౌన్ నాయకులు అశోక్ రెడ్డి వరదరాజులు మాద్రి దేవిడ్ ,డిసిసి తిమ్మప్ప , మాలపల్లి లక్ష్మన్న, సుగురు డబ్ల్యూ ఏ ప్రెసిడెంట్ నరసింహులు, మాల పల్లి డబ్ల్యుఏ ప్రెసిడెంట్ చంద్ర మరియు మంత్రాలయం మండల అన్ని గ్రామాల నుండి ఎన్టీఆర్ అభిమానులు,టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా

# పేద ప్రజలకు దుప్పట్ల పంపిణీ

**కొడవలూరు జనవరి 18 సూర్య న్యూస్** మండల కేంద్రంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీహరి రెడ్డి



ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, అదే విధంగా కోవూరు నియోజకవర్గానికి సంబంధించి కలియుగ దాన కర్ణుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో GVN శేఖర్ రెడ్డి, నీటి సంఘాల అధ్యక్షులు కేతు వెంకటరమణారెడ్డి, కరకటి మల్లి, తువ్వర ప్రవీణ్ ,కోవూరు వెంకీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త అన్న ఎన్టీఆర్

### రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు (రూరల్) జనవరి 18 సూర్య న్యూస్ :** సంక్షేమ పథకాల సృష్టికర్త అన్న ఎన్టీఆర్ అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నందమూరి తారకరామారావు





29వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్ పొదలకూరు రోడ్డు నందు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘననివాళులు అర్పించారు. తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుదిశలా ఎలుగెత్తి చాటిన కారణజన్ముడు అన్న ఎన్టీఆర్..రాజ్యాధికారం అనేది కోటీశ్వరులు సొంతం కాదు రాజ్యాధికారం అనేది సామాన్యులకు మరియు పేదవారికి మేలు చేయాలని చెప్పిన మహానేత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని అన్నారు...పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మన్నెం పెంచల నాయుడు, డివిజన్ ఇంచార్జీ కరణం హజరత్ నాయుడు, బుజ్జయ్య నాయుడు, రమేష్ నాయిడు, అనంతనేని బాబు, శ్రీనివాసులు, బలరాం నాయుడు, నాని, రాజేష్, రమణయ్య, ఆనంద్, మౌలాలి, నిర్మలమ్మ, కళ్యాణి, ప్రసాద్, పెంచలయ్య, జనార్ధన్, బాబీ, మురుగ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

### 36వ డివిజన్లో ఘనంగా...

# ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**నెల్లూరు జనవరి 18 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా రూరల్ నియోజకవర్గ



శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు రూరల్ టిడిపి నాయకులు కార్యాలయ ఇంచార్జీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలు మేరకు 36 వ డివిజన్ స్థానిక ఫతెఖాన్ పేట రాగిచెట్టు సెంటర్ లో సీనియర్ టిడిపి నాయకులు బాపనపల్లి శశిధర్ ఆధ్వర్యంలో అన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ సెంటర్ లో అన్నగారిని స్మరిస్తూ ఆయన వర్ధంతి జరుపుతున్నామని...ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ అమలు అవుతున్నాయని అలాగే ఆస్తిలో ఆడ బిడ్డకి సమాన హక్కు కల్పించే విధానం ప్రవేశ పెట్టింది అన్న అని తెలియ జేసేరు, ఈ రోజు పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలు రాజకీయలలో రాని స్తున్నారంటే ఆ మహనీయుడు పట్టుదలే కారణం అని, ఆయన సినీ రంగం నుంచి రాజకీయ రంగానికి వచ్చింది ఆనాటి రాజకీయలలో పేదలు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి తెలుగు ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ స్థాపన జరిగింది అని తెలియజేశారు.మరి ఆ పార్టీ నేటికి అశేష కార్యకర్తల తో ఇంత దిగ్విజయంగా ముందుకు సాగుతుంది అంటే చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ... ప్రతి పక్షాలు ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన ఓర్పు, సహనం తో కార్యకర్తలకి ధైర్యం చెప్తూ ముందుకు నడిపించడం మన అందరం ప్రత్యక్షంగా చూశాం అని తెలియజేశారు. అలాగే రూరల్ నియోజకవర్గం లో మా నాయకులు శ్రీధర్ అన్న, గిరి అన్న పేద ప్రజల సంక్షేమం, సమస్యల, పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇండ్ల షన్ముకేస్వర రావు, పిల్లిల ధనుస్జయ, చెంగల్పట్టు సుబ్బయ్య, పసుపులేటి హరీష్, కాలగంద అనిల్,భోగ్యం కిరణ్, చెంగల్పట్టు శేఖర్, సర్వేపల్లి బాలకృష్ణ, వేలూరు సతీష్, కుందం దుర్గాప్రసాద్,మైఖేల్ జోసెఫ్, అరవ సుధాకర్, విన్సెంట్ కుమార్, నందిమండలం పులంరాజు, కోటి, వెంకట శేషయ్య, చెరుకురు లక్ష్మణ్ మరియు 38 వ డివిజన్ ఇంచార్జీ ఒంటెరు శ్రీనివాస్ రావు.మహిళా నాయకురాలు ప్రవీణ, ఖాజబి, సుమతి, రాజేశ్వరి, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో కొండమీద రాయుడు స్వామి

# ఆటో యూనియన్ కమిటీ ఎన్నికలు

### ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా సి.నాగేంద్ర

**బుక్కరాయసముద్రం జనవరి 18 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్ల సమావేశాన్ని నిర్వహించారు శ్రీ కొండమీద రాయుడు ఆటో యూనియన్ ను భగత్ సింగ్



ఆటో యూనియన్ సిఐటియు అనుబంధం సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా సి నాగేంద్ర వైస్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి ఎన్నుకున్నారు అదేవిధంగా సలహాదారులుగా పి శ్రీనివాసులు, టీ పోతలయ్య, రామంజి, మరియు కమిటీ మెంబర్స్ చిరంజీవి, కొండ, నాగరాజు, ఆసిత్ , విశ్వనాథ్, గోపి, అశోక్, కుళ్లాయప్ప, భాస్కర, లక్ష్మీనారాయణ, బాలు , భూషి, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# 44 డివిజన్లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

### పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ రత్నకుమారి

**విజయవాడ జనవరి 18 సూర్య న్యూస్ :** తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు, 44 డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. 44 డివిజన్లోని నాలుగు స్తంభాల సెంటర్, అలాగే లేబర్ కాలనీ మసీదు వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. పేద మహిళలకు చీరలను, అలాగే ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు నాగుల్ మీరా, ఎం ఎస్ బేగ్ కూడా పాల్గొని ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు, సత్యనారాయణ సింగ్, మంటి కోటేశ్వరరావు, బడుగు గణేష్, వెణుతురిమిల్లి శ్రీను, పిడుగు దుర్గారావు, గుంజ నాగరాజు, హరికృష్ణ, గుంజ ఏడుకొండలు, అంజిబాబు, గుంజ గుర్రాజ్, కట్టా సాంబయ్య, 44వ డివిజన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





### శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా

# పటిష్ట చర్యలు తీసుకుంటాం

### నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జావలి

**నంద్యాల జనవరి 18 సూర్య న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లవేళలా అందుబాటులో




ఉంటామని నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా శనివారం బాధ్యతలు స్వీకరించిన జావలి అన్నారు.ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ నేను 2022 బ్యాచ్ ఐపీఎస్,నాకిది ఫస్ట్ సబ్ డివిజన్ నంద్యాల జిల్లాకు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. మహిళల భద్రత, మహిళలపై నేరాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.ఎస్ డి పి ఓ గా నా పరిధిలో నేను లా అండ్ ఆర్డర్ ను మెయింటైన్ చేయడం అలాగే క్రైమ్ కంట్రోల్ కి నేను కృషి చేస్తాను అన్నారు. ఒక ఉమెన్ ఆఫీసర్ గా మహిళల సేఫ్టీ అనేది కూడా నాకొక కీ ప్రియారిటీగా ఉంటాది.అలాగే ప్రజలు ఎప్పుడైనా సరే వారికి ఏ సమస్య వచ్చినా వాళ్ళు అప్రోచ్ అవ్వచ్చు మా నుంచి క్విక్ గా,ప్రాప్ట్ గా రెస్పాన్స్ ఉండేలాగా చూసుకునే బాధ్యత నాది. అట్లాగే మీడియా వారు గానీ,ప్రజలు గానీ మీకెటువంటి సమాచారం క్రైమ్ గురించి తెలిసినా మాకు సమాచారం అందించాల్సిందిగా కోరుచున్నాను. అట్లాగే మీడియా వారికి రిక్వెస్ట్ ఏంటంటే మీకు ప్రజలను అవేర్నెస్ చేయడంలో మీది ముఖ్యమైన రోల్. కాబట్టి ఆ రకంగా కుడా మీరు మాకు హెల్ప్ చేస్తారని కోరుతున్నా అని అన్నారు.

# విద్యతో పురోగతి పొందాలి

### ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్

### గుడారాల్లో ఎస్టీలకు సహాయం



**కృష్ణా బ్యూరో జనవరి 18 సూర్య న్యూస్ :** నిరుపేద కుటుంబాలు విద్యతో పురోగతి పొందాలని ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ కోరారు. శనివారం చల్లపల్లిలోని రెండు ఎస్టీ కాలనీల్లో గుడారాల్లో జీవిస్తున్న అరవై కుటుంబాలకు ఐవీఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్ష వ్యయంతో నిత్యావసర సరుకులు, నూతన దుప్పట్లను సురేష్ – రోజా దంపతులు అందచేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యతోనే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యం అన్నారు. నిరుపేద ఎస్టీ కుటుంబాల వారు తమ పిల్లలను విద్యావంతులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి వేములపల్లి రోజా, విదేశీ అతిధులు హిల్లరి, కారెన్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

### తెదేపా ఇంచార్జీ వీరభద్ర గౌడ్

**ఆలూరు జనవరి 18 సూర్య న్యూస్ :** యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గమైన ఆలూరు






తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమహనీయునికి ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలూరు తెదేపా ఇచ్చార్జీ వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లని నినదించారు. కోట్లాది ప్రజల హృదయాల్లో కొలువైన నాయకుడు ఎన్టీరామారావు అని పేద ప్రజల ఆకలితిర్చడం కోసం 2 రూపాయలకే కిలో బియ్యం ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడని కొనియాడారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్,హెబ్బటం అత్తిబెళగల్ ఈరన్న, కొమ్ము రామాంజి, డాక్టర్ నెట్టప్ప, అరికేర ఆంజనేయులు, ఈరన్న,వన్నూరుప్ప, కొమ్ము రాజు, రమేష్,వన్నూర్ వలి, మీసేవ రాము,రంగయ్య,బెట్టింగ్ రాజు, గోపి,నియోజకవర్గం తెలుగు యువముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వీరన్నపల్లె గ్రామము లో ఉచిత కంటి పరీక్షలు

**యాడికి జనవరి 18 సూర్య న్యూస్** మండలంలోని వీరన్నపల్లి గ్రామం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వనివారణ కార్యక్రమంలోభాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి



ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు.కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ ఏ ఆర్ పి గౌడ్, ఏ ఎన్ ఎం ప్రమీల ,యం యల్ హెచ్ పి వరలక్ష్మి,,ఆశాకార్య కర్త నాగజ్యోతి మరియు 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా...

# జిల్లాను పరిశుభ్రంగా ఉంచుకుందాం

### ప్రజల సహకారం, భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు జనవరి 18 సూర్య న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛదివస్” కార్యక్రమం ద్వారా జిల్లాను పరిశుభ్రంగా




ఉంచుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం గూడూరు నగర పంచాయతీ లో నిర్వహించిన “స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛదివస్” కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కోడుమూరు శాసనసభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛదివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు..ప్రతి నెల మూడవ శనివారం ఒక థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.. ఈ రోజు “న్యూ ఇయర్ – క్లీన్ స్టార్ట్” అన్న థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంనిర్వహించుకుంటున్నామన్నారు. ఈ రోజు నుండి ప్రతి నెల మూడవ శనివారం జిల్లాలో ఉన్న 484 గ్రామ పంచాయతీల్లో, నాలుగు మున్సిపాలిటీలలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించుకుని, పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని, అందరి భాగస్వామ్యం, సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. నగర పంచాయతీలోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమం జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్లను శుభ్రంగా




ఉంచుకుని, బయట చెత్త వేయడం జరుగుతూ ఉంటుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా మన



బాధ్యత అని కలెక్టర్ సూచించారు.. పరిశుభ్రమైన వాతావరణం వల్ల ఆరోగ్యకరమైన జీవనం ఉంటుందని, అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించే అవకాశం ఉంటుందన్నారు..చెత్తను వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.. ఉద్యమ స్ఫూర్తితో ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, పట్టణాలను, గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలు, అన్ని జిల్లాలు మండలాలు, గ్రామాలు పరిశుభ్రంగా



ఉంచాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంటిలోని తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామస్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు.జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అన్న క్యాంటీన్ ఆవరణంలో మొక్కలు నాటి, పాత మార్కెట్ ప్రాంతంలో ఉన్న చెత్త చెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు..అంతకుముందు అంబేద్కర్ సర్కిల్ నుండి అన్న క్యాంటీన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మైనార్టీ సంక్షేమ అధికారి సబీహా పర్వీన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపిఓ భాస్కర్, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు అస్లాం బాషా, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 19 జనవరి, 2025

## రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా

# తీర్చిదిద్దుకుందాం..

### మంత్రి కొల్లు రవీంద్ర

**కృష్ణా బ్యూరో జనవరి 18సూర్య న్యూస్ :** ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలి పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర గనులు,








భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు నిచ్చారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక 3వ డివిజన్ మాచవరం(జోశ్యుల వారి తోట)లో నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం వద్ద చీపురు పట్టి పరిశుభ్రం చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడిన వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు గేద్దామన్నారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. గత అక్టోబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి మచిలీపట్నం పర్యటనలో స్థానిక డంపింగ్ యార్డ్ ను సందర్శించి, దీనిని సుందర పార్క్ గా తీర్చిదిద్దేందుకు 13 కోట్ల రూపాయలు అందించారన్నారు. ప్రతిరోజు సేకరించే చెత్త రోజుకు సుమారు 90 మెట్రిట్ టన్నుల చెత్తను సెగ్రిగేట్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ స్వచ్ఛ ఆంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరు 3వ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ కూటమి నాయకులు బండి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. మనందరం బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుదామని ప్రతి నియోజకవర్గం, ప్రతి ఇంటిలో కూడా పాటించాలని, మన తరం, రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందిద్దాం అన్నారు.

**స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించిన మంత్రి..** అనంతరం మంత్రి కూటమి నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా జడ్పీ ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ,కార్పొరేటర్లు, వివిధ వార్డుల ఇన్చార్జులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల...

## ఆశాజ్యోతి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే కాగిత

**పెడన జనవరి 18 సూర్య న్యూస్ :** నిరుపేద కుటుంబాలకు ,బడుగు , బలహీన వర్గాలకు ప్రజలకు సమాజంలో సమిసిత స్థానం కల్పించడానికి ,వాళ్ళ హక్కులను కాలరాస్తున్న తరుణంలో




తెలుగుదేశం పార్టీని స్థాపించి దేశంలోనే తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వవ్యాఖ్యానించారు. పెడన నియోజవర్గం పెడన పట్నంలోని తోటములలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాల వారికి నాయకులుగా ఎంతోమందికి రాజకీయ భిక్ష పెట్టిన రాజకీయ పితామహుడు అని కొనియాడారు. ఆయా ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన మహానీయుడు అన్నారు. చిత్ర పరిశ్రమలోనే కాకుండా మానవ సమాజంలో కూడా ఆయన రారాజు గానే వెలుగొందారన్నారు. అనంతరం బంటుమిల్లి మండలంలోని అర్తమూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బంటుమిల్లి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కూనపు రెడ్డి వీరబాబు, అర్ధమూరు గ్రామ అధ్యక్షుడు కలిసి నివాళులర్పించారు. నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు .బిజెపి జనసేన కూటమి నాయకులు అందరూ పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు పలువురు కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పెడన మండల పార్టీ అధ్యక్షుడు శలపాటి ప్రసాదు, జడ్పిటిసి అర్జా వెంకట్ నాగేష్, బంటు మిల్లి పార్టీ మండల అధ్యక్షుడు కూనపు రెడ్డి వీరబాబు, గూడూరు మండల మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధె కూటమి లక్ష్యం...ఎమ్మెల్యే కాగిత

**కృష్ణా బ్యూరో జనవరి 18సూర్య న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ



వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని తోట మూల సెంటర్ సమీపంలో గల టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, స్వర్గీయ అన్న ఎన్టీఆర్, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లెజెండ్ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ప్రారంభించారు. తోలుత నియోజవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు చలపాటి ప్రసాద్ , సీరం ప్రసాదు, నియోజవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా పనిచేయటం గర్వకారణం

### ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుంది

### రంగు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్ ను హేళన చేశారు

### కానీ ఎన్టీఆర్ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారు...ఎంపీ వేమిరెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

**నెల్లూరు జనవరి 18 సూర్య న్యూస్ :** నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ జడ్ శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య లు పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగుజాతికి గర్వకారణం. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుంది. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా చంద్రబాబు సంక్షేమం అభివృద్ధి రెండిటిని సమంగా చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు.తాతకు మించి ప్రజలకు సేవ చేయాలని నారా లోకేష్ ముందుకెళుతున్నారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా పనిచేయటం గర్వకారణం. ఎన్టీఆర్ నినాదమైన ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం



ను అందరూ పాటించాలి. అని తెలిపారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలిపారు. సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి నందమూరి తారక రామారావు. రంగులు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్ ను హేళన చేశారు. కానీ ఆయన రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారు.ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు పేదలకు కూడు గుడ్డ నీరు వంటి సంస్కరణలు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్. నవ్యాంధ్రప్రదేశ్ లో కోటికి పైగా ప్రజలు అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు



తీసుకున్నారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే అందరూ కొనసాగించారు.ఎన్టీఆర్ వారసుడిగా చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టారు. ఎన్టీఆర్ యుగపురుషుడు కోటి సభ్యత్వాలను ఆయన మనవడు నారా లోకేష్ ఎన్టీఆర్ కు అంకితం చేశారు.పార్టీని లేకుండా చేస్తామని ఎంతోమంది ప్రగల్భాలు పలికి చివరికి ఏమి చేయలేకపోయారు. కార్యక్రమంలో మామిడాల మధు, మైనుద్దిన్, ఎల్సి రమణారెడ్డి, కొండూరు పాల్యెట్టి, భూలక్ష్మి, రేవతి, కేతం రెడ్డి వినోద్ రెడ్డి, బ్రహ్మం గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

### చెక్క అహల్య ఆధ్వర్యంలో

## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

**28వ డివిజన్ వేదయపాలెం నందు పేదలకు అన్నదానం వితరణ**

**నెల్లూరు (రూరల్) జనవరి 18 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా రూరల్ నియోజకవర్గ శాసన



సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు రూరల్ టిడిపి నాయకులు కార్యాలయ ఇంచార్జీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలు మేరకు 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు స్థానిక వేరే పాలెం సెంటర్ నందు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాయి సునీల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ సెంటర్ లో ఎన్టీఆర్ ని స్మరిస్తూ ఆయన వర్ధంతి జరుపుతున్నామని..ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ అమలు అవుతున్నాయని అలాగే ఆస్తిలో ఆడ బిడ్డకి సమాన హక్కు కల్పించే విధానం ప్రవేశ పెట్టింది అన్న అని తెలియ జేసేరు, ఈ రోజు పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలు రాజకీయలలో రాని స్తూన్నారంటే ఆ మహనీయుడు పట్టుదలే కారణం అని, ఆయన సినీ రంగం నుంచి రాజకీయ రంగానికి వచ్చింది ఆనాటి రాజకీయలలో పేదలు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి తెలుగు ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ స్థాపన జరిగింది అని తెలియజేశారు.మరి ఆ పార్టీ నేటికి అశేష కార్యకర్తల తో ఇంత దిగ్విజయంగా ముందుకు సాగుతుంది అంటే చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ. ప్రతి పక్షాలు ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన ఓర్పు, సహనం తో కార్యకర్తలకి ధైర్యం చెప్తూ ముందుకు నడిపించడం మన అందరం ప్రత్యక్షంగా చూశాం అని తెలియజేశారు. అలాగే రూరల్ నియోజకవర్గం లో మా నాయకులు శ్రీధర్ అన్న, గిరి అన్న పేద ప్రజల సంక్షేమం, సమస్యల, పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు అని చెప్పారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో శోభారాణి ఎక్స్ చైర్మన్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్య పై...

# అవగాహన సదస్సు


**పెడన జనవరి 18 సూర్య న్యూస్ :** ప్రతి మహిళ విద్యావంతు రాలైనప్పుడు మాత్రమే తన కుటుంబాన్ని సక్కదిద్దుకుంటుందని, ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా జీవించటానికి కావలసిన వనరులను సమకూర్చుకోగలుగుతుందని ఇంచార్జ్




మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం జయ రాము వ్యాఖ్యానించారు . వయోజన విద్య పై అవగాహన సదస్సు ను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఎం జయరాము అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం వయోజనుల కోసం నైటీ స్కూల్స్ ను ఏర్పాటు చేసిందని ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. సంతకం పెట్టడం వరకే కాకుండా చదవటం రాయడం కూడా వచ్చేవరకు విద్యను నేర్పిస్తే మహిళలు తమ పిల్లలను కుటుంబాన్ని ఏ విధంగా చక్కదిద్దుకోవాలో అవగతమవుతుందని ఆయన అన్నారు. నేటి పరిస్థితులలో చదువు రాని తల్లిదండ్రులను ఏ విధంగా తమ బిడ్డలు మోసం చేస్తున్నది సమాజంలో చూస్తున్నామని, ఎంతోకొంత చదువుకున్న తల్లిదండ్రులను సైతం నీకేం తెలుసులే అన్న రీతిగా మాట్లాడుతున్న ఈనాటి సమాజంలో వయోజనులకు చదువు యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పాలన్నారు. కనీసం పిల్లలు చెప్పేది చూసి చదివే విధంగా నైనా వయోజనులు చదువుకునే రీతిగా టీచర్లు గా పనిచేస్తున్న బుక్కు కీపర్లు ఆ దిశగా పనిచేయాలని సూచించారు. తమ పిల్లలను ఉన్నతమైన చదువులు చదివించేందుకు ఆ తల్లిదండ్రులు కృషి చేస్తారని, బిడ్డలు ప్రయోజకులై ఉద్యోగాలు చేస్తుంటే ఆ కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడతారని దీనితో వారి కుటుంబాల స్థితిగతులు మారిపోతాయి అన్నారు. గతంలో వయోజన విద్య నైట్ పాఠశాలలో చదువుకున్నవాళ్లు చాలామంది గ్రాడ్యుయేట్లు కూడా అయ్యారన్నారు. చదువుకుంటే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఎలా ఉంచుకోవాలో అవగతమవుతుందన్నారు. పరిశుభ్రతను పాటిస్తే ఆరోగ్యం బాగుంటుందని, ఎలాంటి అంటు వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా కాపాడుకోగలుగుతారన్నారు. అందువలన ప్రతి ఒక్క వయోజనుడికి విద్యను అందించడం మన అందరి పైన ఉందని ఆయన సందర్భంగా తెలిపారు. వయోజన విద్య కోఆర్డినేటర్ గా పని చేస్తున్న రావినూతల సత్యనారాయణ వయోజన విద్య పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ శ్రీదేవి, డ్వాక్రా సంఘాల బుక్ కీపర్లు తదితరులు పాల్గొన్నారు.

# పురంలో ఏన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**హిందూపురం జనవరి 18సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా హిందూపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘణ నివాళులు అర్పించారు.శనివారం రోజు ఎన్టీఆర్ సర్కిల్ తారకరామారావు సర్కిల్స్,పాండురంగ నగర్ ఎన్టీఆర్ పార్క్ బెంగళూర్ రోడ్డు సూగురు నందు ఎన్టీఆర్ విగ్రహాలు కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఎన్టీఆర్ అమర్ రహే జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు నాయకులు మాట్లాడుతూ తారకరామారావు ఆరు అడుగుల ఆజానుభావుడు అందమైన రూప సౌందర్యం చెక్కు చెదరని ఆత్మస్థైర్యం తెలుగుతనం ఉట్టిపడే నిలువెత్తు రూపం చూడగానే రెండు చేతులెత్తి నమస్కరించాలనిపించే అద్భుత వ్యక్తిత్వం పేదల ఆరాధ్యదైవం తెలుగుతేజం ఎన్టీఆర్ అని అసమామ నటనా చాతుర్యం తో తెలుగు సినీ పరిశ్రమ ను ఒక ఊపు ఊపి ఎన్నో విలక్షణ పాత్రలకే ప్రాణం పోసి సినీ ప్రేక్షకులు హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న తెలుగు కళామతల్లి ముద్దు బిడ్డ ఎన్టీఆర్ అని పేర్కొన్నారు రాజకీయాలు లో నూతన ఒరవడి సృష్టించిన రాజకీయ రారాజు దేశ రాజకీయాల్లోకి విప్లవాలు తీసుకొచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఎన్నో పథకాలతో పేద ప్రజల హృదయాలు గెలిచిన విజయుడు ఎన్టీఆర్ అని తెలుగు భాష ఉన్నంత వరకు సూర్య చంద్రులు ఉన్నంత వరకు కారణజన్ముడు ,ఎన్టీఆర్ తెలుగువారి గుండెల్లో ఎప్పటికి



ఆయన సేవలు చిరస్మరణీయంగా మిగిలే ఉంటాయన్నారు హిందువురాన్ని తన స్వంత పుట్టిల్లు గా భావించి పురప్రజల కి విశిష్ట సేవలు అందించారని ఆయన వేసిన పునాదే ఈ కంచుకోట ని ఆయనను స్మరిస్తూ ఆయన ఆశయాలు ను తనయుడు నందమూరి బాలకృష్ణ ముందుకు తీసుకెళ్తున్నారని పుర ప్రజల కి సేవా స్ఫూర్తితో పనిచేస్తున్నారన్నారు అన్నగారు నేర్పిన క్రమశిక్షణ అంకితం పార్టీ శ్రేణులు అనుసరిస్తున్నారన్నారు మహోన్నత ఆశయాలతో పార్టీ ని స్థాపించి ఎవ్వరు ఊహించని విధంగా సంక్షేమ పథకాలను పేదలకు వరాలు గా అందించారని అన్ని వర్గాలు మన్నలపొందిన నాయకుడి గా ప్రజల హృదయాల్లో ఆయన నిలిచిపోతారని పేర్కొన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వారి బంధువులు కు బ్రేడ్లు పండ్ల పంపిణి కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, పట్టణాధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ ,నాయకులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి ఆర్ ఎం ఎస్ షఫీ ఉల్లా ,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ భేవనహల్లి ఆనంద్, కురవ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, కౌన్సిలర్లు రాఘవేంద్ర,ఆయుబ్, మంజుల దుర్గానవీన్, హరీష్, నాగేంద్ర , నాయకులు అమరనాథ్,భాస్కర్, ప్రెస్ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి,సుమో సీనా, కురుబ మలికార్జున, మురళి, మోదశివ, పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు శివ శంకర్, తెలుగు మహిళలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, అరుణమ్మ, గీతమ్మ, గంగమ్మ, ఐటీడీపీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ , శ్రీనివాసులు, అంజాద్,రఫిక్ భాషా, ఫక్రోద్దీన్,దాదా ఖాన్, సునిల్, గంగాధర్, నాగార్జున,కొట్నూర్ నాగభూషణం,ముబా రక్, చింటూ, రవి,సికిందర్, షబ్బీర్ ,అంజి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో

# పాల్గొన్న ఎంపీపీ దాసరి సునీత

**బుక్కరాయసముద్రం జనవరి 18 సూర్య న్యూస్ :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివష్ కార్యక్రమం భాగంగా ఎంపీడీవో కార్యాలయం లో చీపుర పట్టి శుభ్రం చేస్తూ చెత్త ఎత్తిన ఎంపీపీ దాసరి సునీత మరియు అధికారులు అనంతరం ప్రజలు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారం శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు మండలంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇక నుంచి ప్రతి నెల 3 వ శనివారం ఈ కార్యక్రమం ఉంటుందని అలాగే ప్రతి ఒక్కరూ చుట్టూ పరిసరాల పరిశుభ్రత ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుల్లె నారాయణస్వామి , బుల్లె రాజు , మరియు ఎంపీడీవో సల్మాన్ రాజ్ , డిడిఓ సదాశివ , ఏపీఓ పోలేరయ్య , టి ఏ కుళ్లాయి స్వామి , సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.







# ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం

**- ఆలూరు తాలూకా ఎమ్మెల్యే విరుపాక్షి**

**ఆలూరు రూరల్ జనవరి 18 సూర్య న్యూస్:** రోజు ఒడిదుడుకుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఓ 30 నిమిషాలు ధ్యానం చేస్తూ ఉన్నట్లయితే మానసిక ఒత్తిడి దూరమవుతుందని ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆలూరు పట్టణం నందు ఓం శాంతి ఆశ్రమంలో జరిగిన ఓ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ప్రజలు నేటి సమాజంలో అనునిత్యం ఏదో ఒక పని మీద మానసిక ఒత్తిడికి గురవుతుంటారని ఈ ఒత్తిడితోనే చిరాకుగాను వివిధ రకాల ఒత్తిడికి గురవుతూ సంక్షోభాన్ని కలిగి ఉంటారని అలాంటివారు ప్రతిరోజు తన నిత్యజీవితంలో ఉదయం మరియు సాయంత్రం 30 నిమిషాలు ధ్యానం చేస్తూ మానసిక ప్రశాంతతను పొందాలని దీనివల్ల వారికి ఆయురారోగ్యాలతో పాటు మానసిక ప్రశాంతత దొరుకుతుందని అన్నారు. అంతేకాకుండా మానసిక ప్రశాంతత కోసం ధ్యానం చేయటం ఎంతో మంచిదని ఈ ధ్యానాన్ని ఇంట్లో ప్రశాంత వాతావరణంలో కానీ లేదా ఓంశాంతి ఆశ్రమాలలో కానీ ధ్యానం చేయాలని, అలాగే ఓం శాంతి ఆశ్రమ నిర్వాహకులతో మానసిక ప్రశాంతతకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓంశాంతి నిర్వాహకులు మరియు ఆలూరు మండల కన్వీనర్ కురువ మల్లికార్జున, కో కన్వీనర్ అరికేర వీరేష్, ఎంపీటీసీ జీర గౌడప్ప, తుమ్మల వీడు సర్పంచ్ మల్లికార్జున మాజీ ఎంపిటిసి అతిబల నాగేంద్ర భాస్కర్, మాజీ సర్పంచ్ మరకట్టు ఎల్లప్ప నాయకులు రాముడు మల్లప్ప హనుమంతు వెంకటేశ్వర్లు శివ వరుణ్ బాబు శేఖర్ మరియు కార్యకర్తలు బి.వి.ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ను సాధిద్దాం

**చిన్న గొట్టిగల్లు మండల్- క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్**

**పారిశుధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుదాం -ఇన్చార్జ్ ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి**

**చిన్నగొట్టిగల్లు జనవరి 18 సూర్య న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ ను 100% సాధిద్దామని చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ అన్నారు. శనివారం ఇంచార్జి ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడంతో పాటు అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే స్వచ్ఛాంధ్ర - స్వచ్ దివస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందులో భాగంగానే మన ఇల్లు, మన ఆఫీసు, మన పరిసరాలు శుభ్రం చేస్తున్నామని అన్నారు. ఆఫీసు లో మరుగు దొడ్లు, ట్రీటెడ్ వాటర్ సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుధ్య పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టేలా సమిష్టిగా కృషి చేద్దామని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మొత్తం ప్రభాకర్ డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ రెడ్డి అగ్రికల్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ రమణ వీఆర్వో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### హైదరాబాదులో సినీ నటులు డైలాగ్ కింగ్ సాయి కుమార్ని కలిసిన

# సినీ నిర్మాత తోక వెంకటేష్ మరియు చిత్ర బృందం

**హొళగుంద జనవరి 18 సూర్య న్యూస్:** నూతన చిత్ర నిర్మాణానికై ప్రొడక్షన్ నెంబర్-1 లో భాగంగా ఆ సినిమా నూతన నటీనటులను సంప్రదించి మరియు డైరెక్టర్ అజయ్ సూర్య మరియు సీనియర్ నటులు డైలాగ్ కింగ్ సాయికుమార్ ను శనివారం సినీ నిర్మాత తోక వెంకటేష్ సిని నటులను మర్యాదపూర్వకంగా కలిసి సాయికుమార్ 50 వసంతాల దిగ్విజయ సీనిప్రయాణం పూర్తి చేసుకున్న శుభసందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలను తెలిపారు. తదనంతరం సినీ నిర్మాత తోక వెంకటేష్ మరియు దర్శకుడు అజయ్ సూర్య మాట్లాడుతూ తమ నూతన సినిమాలో నటనకై డైలాగ్ కింగ్ సాయికుమార్ని సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించడమే కాక సినిమా నిర్మాణం గూర్చి విలువైన సలహా, సూచనలను చేస్తూ సినిమా మెళుకువలు తీసుకువాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపరంగా క్షుణ్ణంగా వివరించారన్నారు. ఇప్పటికే సినిమా బృందం లొకేషన్స్, తదితర సినీ కార్యకలాపాలను పూర్తి చేసుకున్నదని, సినిమా టైటిల్ మరిన్ని పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఈ బృందంలో సినీ యూనిట్ సభ్యులు ఎరిగేరి వీరేష్, ఖాదర్ బాషా, గోవర్ధన్,కుప్పగల్లు శీను, నాగేష్,రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.





# విజయ పాల డైరీ చైర్మన్ పదవి ఒకే కుటుంబానికేనా..!

**40 ఏళ్లుగా ఎస్సీ ఎస్టీ, బిసి లకు. మైనార్టీలకు లేరా**

**40 ఏళ్ల గా కుటుంబ పాలన లో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి**

**నంద్యాల జనవరి 18సూర్య న్యూస్:** జిల్లాలోని విజయ డైరీలో గత 40 ఏళ్లుగా ఉన్నత వర్గాలకే కుటుంబ పాలనగా చైర్మన్ పదవి వరిస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అణగారిన వర్గాలకు మొండి చెయ్యి చూపుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఆరోపించారు. నంద్యాల పట్టణ సిపిఐ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 1983లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విజయ పాల డైరీ ని స్థాపించి ఏర్పాటు చేశారని అప్పటినుండి నేటి వరకు ఒకే కుటుంబ పాలనగా ఒకే వర్గానికి చెందిన వారికి పదవి దక్కుతుందని ఒక వర్గం గొడవ సృష్టించడంతో డైరెక్టర్ల ఎన్నికలను వాయిదా వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని డిఫాల్ట్ గా ప్రకటించినందున ఆయన వర్గీయులు ఎన్నికను అడ్డుకోవడం చూస్తుంటే భూమా విఖ్యాత్ రెడ్డి వర్సెస్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి. మాదిరిగా మారిపోయాయని వారన్నారు. జగత్ విఖ్యాత్ రెడ్డి గాని వారి మేనమామ, జగన్మోహన్ రెడ్డి గాని పాల ఉత్పత్తిదారులు కాదని కేవలం పార్టీల సపోర్టుతోనే చైర్మన్ పదవికి పోటీ పడుతున్నారని అన్నారు. విజయపాల డైరీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారని ఈ ఆరోపణలపై ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అలాగే గత 40 సంవత్సరాలుగా డైరీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏ ప్రభుత్వంలోనూ ఎస్సీ ఎస్సీ బీసీలకు దక్కలేదని ఇప్పటికైనా వారికి చైర్మన్ పదవి దక్కెలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. న్యాయశాఖ మంత్రి ఎన్.ఎండి. ఫారుక్ ఇలాఖాలోనే ఎన్నికలు వాయిదా పడ్డాయి అంటే అర్థం చేసుకోవచ్చన్నారు. ఇద్దరు మంత్రులు ఉన్న జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మంత్రులు కలెక్టర్ జోక్యం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని వారు కోరారు. త్వరలో అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి విజయ పాల డైరీ ని సందర్శిస్తామని నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. కాంగ్రెస్ నంద్యాల నియోజకవర్గ బాధ్యుడు సీ. పుల్లయ్య పాల్గొన్నారు.




### వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి

# కొమ్ము రాజుకు ఇవ్వాలి

**ఆలూరు జనవరి18 సూర్య న్యూస్ :** ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందని కాబట్టి తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్త ఆలూరు పట్టణానికి చెందిన దళిత యువ నాయకుడు కొమ్ము రాజు విద్య వంతుడు బీకాం ఎల్.ఎల్.బి అయినాటివంటి వ్యక్తి వీరి కుటుంబం గత 30 సంవత్సరాలనుండి పార్టీ కోసం కష్టపడుతున్నారని గతంలో విరి సోదరుడు కొమ్ము రామాంజనేయులు ఆలూరు ఎంపీపీగా పోటీ చేయడం జరిగింది కానీ స్వల్ప మెజారిటీతో ఓటమి చెందడం జరిగిందని పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కొమ్ము రాజు పార్టీకి వెన్నుముకగా పనిచేయడం జరిగిందని ఇలాంటి యువతకు పార్టీ లో ప్రాధాన్యత ఇస్తే పార్టీలో ఉండే యువకులు ఇంకా ఉత్సహంగా పని చేస్తారని. ఆలూరు నియోజకవర్గం లో యువకులు ఎక్కువగా ఉన్నారని అధిష్టానం ఈ విషయంను గుర్తించుకొని యువకులకు నామినేటెడ్ పదవుల లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర మంత్రి లోకేష్ ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ లను గోనేహల్ రమేష్ కోరారు.





### తెలంగాణ బిషప్స్ కౌన్సిల్ మహబూబాద్

# జిల్లా కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ జనవరి 18 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోని వెంకట్రాంపురం రోడ్డు పరిధిలోని హొసన్నా చర్చి ప్రాంగణంలో దేవుడి ఆరాధన సమీక్ష సమావేశమును శనివారం చర్చి పాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్చి బిషప్ రైట్ రేవా డాక్టర్ కె విక్రమ్ పాల్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. కమిటీలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా సిబిటి తెలంగాణ బిషప్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడిగా బిషప్ జివి ఇశ్రాయిల్, ప్రధాన కార్యదర్శిగా బిషప్ బి.ప్రభాకర్, ట్రెజరర్ గా బిషప్ డేవిడ్ రాజు,వైస్ ప్రెసిడెంట్ గా బిషప్ ఎలీషా రాజు,జాయింట్ సెక్రటరీగా బిషప్ డాక్టర్ లాల్ సింగ్,ఈసీ మెంబర్లుగా బిషప్ కె.ఏలియా,బిషప్ పి పౌలు,బిషప్.ఈ, ఆనంద్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మండలాల్లో దైవ సేవకులు అందరూ ఐక్యంగా ఉండి,దేవుడి ప్రేమకు నిత్యం కృషి చేయాలని,సమాజంలో మంచి ప్రేమను పంచి,యెహోవా దేవ కృపకు పాత్రులు కాగలరని ప్రార్థించారు. నిత్యం మంచి సేవ,ఆరాధన కలిగి ఉండాలని,దైవ సేవకులకు పిలుపునిచ్చారు.




# స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ ప్రోగ్రాంలో పాల్గొన్న

# గుండాల ఎంపిటిసి పురుషోత్తపట్నం సర్పంచ్

**ఎటపాక జనవరి 18 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాష్ ప్రోగ్రాం కు స్థానిక ప్రజాప్రతినిధులైన గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మరియు పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ కలిసి ముందుగా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ చేసి, అనంతరం సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ నుంచి గోళ్ళగట్ట రోడ్ లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను దగ్గరగా పోగు చేసి చెత్త ను కాల్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తికి కూడా పరిశుభ్రత మరియు పరిసరాల మీద అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా దానిలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత- ఒకరి ఆరోగ్యానికే భద్రత, పరిసరాల పరిశుభ్రత- ప్రజలందరికీ భద్రత,చెత్త నుండి సంపద - చేద్దాం రండి ముందర! చీపురు పట్టు చెత్తను నెట్టు - అదే ప్రగతికి తొలి మెట్టు! పర్యావరణాన్ని పరిరక్షించండి- భావితరాలను సంరక్షించండి!మనలో మార్పు తెచ్చుకుందాం- మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా నడిపిద్దాం! అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి పూసం నాగేశ్వరరావు, సచివాలయం స్టాఫ్, హెల్త్ మరియు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






### ఎన్టీఆర్ సంక్షేమ పథకాలు

# చిరస్థాయిగా నిలిచిపోతాయి


**:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట జనవరి18 సూర్య న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ చైతన్యం ఎన్టీఆర్ తోనే వచ్చిందని,ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పాలకులకు ఆదర్శ ప్రాయమని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) అన్నారు. నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో బంగారు కోట్ల సెంటర్ వద్ద నుండి భారీ బైక్ ర్యాలీతో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నందమూరి తారకరామారావు విగ్రహానికి తెదేపా నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్స్ అందజేశారు. కాకాని నగరంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి మరియు తొర్రగుంటపాలెంలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్న క్యాంటీన్లో అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఉక్కు కళా వేదిక నందు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు సౌజన్యంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే నేడు దేశమంతా అమలవుతున్నాయి అన్నారు. పేదవాడి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చాలనే ఆలోచన చేసి వాటిని సమకూర్చిన మొదటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరలా ఎన్టీఆర్ ఆశయాలు అమలవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మనందరం అయన ఆశయ సాధనకు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చిన్నబాబు,గింజుపల్లి రమేష్, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఎలమంచిలి రాఘవ, పద్మనాభుని కుటుంబరావు, దూళిపాళ్ల లక్ష్మణరావు, కట్టా వెంకట నరసింహారావు, ఏలూరి గోపాలరావు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకటరావు, సంగెపు బుజ్జిబాబు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, కర్ల జోజి మరియు నాయకులు కొల్లి మార్షల్ స్టాలిన్, గట్టిడి దుర్గాప్రసాద్, అట్లూరి వెంకటేశ్వరరావు, కళ్యాణం కృష్ణారావు, గుంజ ఏడుకొండలు, సయ్యద్ అన్వర్, కటికల అనిల్, మల్లెల కొండ, మెడక కోటేశ్వరరావు, మాలెంపాటి సురేష్, మారేపల్లి శౌరి, ముల్లపూడి అప్పారావు, షేక్ మదార్, సుంకర వెంకటాచారి, భోజరాజు, కుంచపర్తి నాగేశ్వరరావు, పునుగుపాటి పుల్లారావు, కోటగిరి సుధాకర్ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మన ఇంటి నుండే పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాలి: ఎమ్మెల్యే కాగిత


**పెడన జనవరి 18 సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరూ వారి ఇంటి నుండే ఆ రెండు పరిసరాల పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాలని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు." స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని పెడన పట్నంలోని బస్టాండ్ సెంటర్లో శనివారం నిర్వహించారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పెడల్ లోని బస్టాండ్ సెంటర్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండే పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యకుండా నిర్దేశించిన ప్రాంతాల్లోనే వేసేందుకు ప్రజలు ప్రతిజ్ఞ చేయాలన్నారు. బస్టాండ్ సెంటర్ దగ్గర ఉన్న చేపల మార్కెట్ ప్రాంతాన్ని చీపుర్లతో శుభ్రపరిచారు. ఆ ప్రాంతాల్లో ఉన్న చెత్తచెదారాలను తొలగించి బ్లీచింగ్ కొట్టించారు. వ్యర్థాలను మున్సిపాలిటీ వారిచ్చిన ప్లాస్టిక్ డబ్బాలలో వేసి ఉంచాలని, ఇంటిని ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామో ఇంటి ప్రక్కన ఉన్న పరిసరాలను కూడా అదే రీతిగా పరిశుభ్రత ను పాటించాలన్నారు. అప్పుడే అంటూ వ్యాధులు కానీ, విశ్వజ్వరాలు గాని, ప్రబలకుండా ఉంటాయని వ్యాప్తి చెందకుండా నివారణకు చర్యలు తీసుకోవడానికి వీలు పడుతుందన్నారు. పరిశుభ్రతను పాటించకపోతే వ్యాధులను మనంతట మనమే కొనితెచ్చు కున్నట్లు అవుతుందని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పారిశుద్ధ్యం నిర్మూలించి పరిసరాల పరిశుభ్రత పాటిం చటంలో భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుం టామంటూ ప్రజలు నాయకులతోనూ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. మురుగు కాలవల ప్రక్కనున్నవారు పరిసరాల శుభ్రతను పాటించాలని,శానిటేషన్ సిబ్బందికి సహకరించి వ్యర్థాలను నిర్దేశించిన ప్రాంతాల్లోనే వేయాలని, మార్కెట్ ప్రాంతంలో ఓపెన్ డ్రైనేజీ కావటం దోమలు వల్ల వివిధ అంటూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ఆయా ప్రాంతాల్లోనే ప్రజలు అజాగ్రత్తగా ఉంటే రోగాలు బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం గోపాలరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,టిడిపి నాయకులు మాజీ వైస్ చైర్మన్ హన్ను, బెజవాడ నాగరాజు, బంటుమిల్లి పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, ప్రసాద్ జితేంద్ర, కాసగాని శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంచార్జ్ ఎంపీపీ ఇంకెన్నాళ్లు..!

### వైకాపా నాయకత్వం ఎంపీపీని డిక్లేర్ చేయలేని పరిస్థితిలో ఉందా..!

**బిక్కవోలు జనవరి 18సూర్య న్యూస్:** మండలంలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి వైకాపా ప్రభుత్వం లో వైకాపా మెజారిటీ ఎంపీటీసీలు ఉండడంతో వైకాపాకు చెందిన ఒక ఎంపీటీసీ నీ ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నుకోగా ఎన్నికల అనంతరం ఆమె కొన్ని కారణాల వల్ల పదవికి రాజీనామా చేయడం జరిగింది అనంతరం వైకాపా ప్రభుత్వం ఉపాధ్యక్షుడిగా ఉన్న బుద్ధ కన్నారావుని ఇంచార్జ్ ఎంపీపీగా నియమించారు అతనిని నియమించి సుమారు 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఎంపీపీని డిక్లర్ చేయలేని పరిస్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందంటూ పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు సొంత పార్టీలోనే అనేకమంది నాయకులు దీనిపై అనేక ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోనే మండల ఎంపీపీ పదవి ఓసి మహిళ కేటగిరి కావడం అయ్యుండి కూడా నియమించుకోలేని పరిస్థితికి వైకాపా దిగజారిపోయిందా అని మెజార్టీ ఎంపీటీసీలు ఉన్న వైకాపా బిక్కవోలు మండలంలో పట్టు కోల్పోయిందా అందుకే ఎంపీపీని డిక్లేర్ చేయలేకపోతున్నారా అనే విషయంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గెలిచిన వెంటనే పార్టీలకతీతంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామ స్థాయి నాయకులను పార్టీలకు అతీతంగా కలుపుకుని అభివృద్ధి పథంలో ముందుకు పోతుంటే వైకాపా ప్రభుత్వం మాత్రం కనీసం మెజారిటీ ఉన్న మండలాలలో ఎంపీపీని కూడా డిక్లేర్ చేయలేని పరిస్థితిలో ఉందనేది జగమెరిగిన సత్యం అని ఇప్పటికైనా బిక్కవోలు మండలం ఇంచార్జ్ ఎంపీపీ పాలనకు స్వస్తి చెప్పి ఓసి మహిళ రిజర్వేషన్ అమలు పరచాలని స్థానికులు కోరుకుంటున్నారు.




### బొబ్బా గోవర్ధన్ ఆర్థిక సౌజన్యంతో వృద్ధాశ్రమంలో

# నిత్యావసరాల పంపిణీ

**కృష్ణా బ్యూరో జనవరి 18సూర్య న్యూస్ :** నాగాయలంక లోని వృద్ధాశ్రమంలో టీడీపీ నేత, ప్రముఖ వ్యాపారవేత్త బొబ్బా గోవర్ధన్ సమకూర్చిన నిత్యావసరాలను ఆ పార్టీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాస్ చేతుల మీదుగా తెలుగుదేశం నేతలు పంపిణీ చేశారు.. ఆశ్రమంలో వసతి పొందుతున్న 20 మంది వృద్ధులకు నెల రోజులకు సరిపడా బియ్యం, ఇంతర నిత్యావసరాలను బొబ్బా గోవర్ధన్ సమకూర్చగా ఈ పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, తెలుగుదేశం నేతలు మెండు లక్ష్మణ రావు, కైతేపల్లి అంకాలు, కొల్లూరి వెంకటేశ్వరరావు, మేడికొండ విజయ్, కర్రా సుధాకర్, తలశిల వెంకట నరసింహారావు, ఉప్పల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడవ లేని స్థితిలో ఉన్న తమకు రేషన్ అందించే విషయంలో ఎండీయులు ఇబ్బంది పెడుతున్నారని వృద్ధులు కనపర్తి వద్ద వాపొగా ఆయన వెంటనే తహశీల్దార్ కు ఫొన్ చేసి వారికి ప్రతీ నెలా ఆశ్రమానికి వెళ్లి రేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 13 సంవత్సరాలుగా నాగాయలంకలో వృద్ధులకు ఆశ్రయం కల్పించి సేవా చేస్తున్న తలశిల లీలా మనోహర్ ను కనపర్తి శ్రీనివాస్, బొబ్బా గోవర్ధన్ లు ప్రత్యేకంగా అభినందించారు.



### ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా పనిచేయటం


# గర్వకారణం : నారాయణరెడ్డి

**ఆలూరు జనవరి 18 సూర్య న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి ని ఆలూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రైతు రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి ముద్దనగేరి గ్రామంలో రైతులతో కలిసి రాష్ట స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగుజాతికి గర్వకారణం.ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుంది. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా చంద్రబాబు సంక్షేమం అభివృద్ధి రెండిటిని సమానంగా చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. తాతకు మించి ప్రజలకు సేవ చేయాలని నారా లోకేష్ ముందుకెళుతున్నారు.ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా పనిచేయటం గర్వకారణంగా ఉందని. ఎన్టీఆర్ నినాదమైన ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదమును అందరూ పాటించాలని. అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారంద రికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి నందమూరి తారక రామారావు. రంగులు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్ ను హవాహేళన చేశారు. కానీ ఆయన రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారు.ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు పేదలకు కూడు గుడ్డ నీరు వంటి సంస్కరణలు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపి, కరిడిగుడ్డం భీమ లింగ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదేవరపేటలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**తాళ్ళపూడి జనవరి 18 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న అన్నదేవరపేట గ్రామంలో ఈ రోజు ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా అన్న దేవర పేట లో ఎన్టీఆర్ కి పూల మాలలు వేసి స్థానికులకు దుప్పట్లు పంచి పెట్టటం జరిగింది ఈ సందర్భంగాలితెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, పేద ప్రజల గుండె చప్పుడు మరియు వెనుకబడిన వర్గాలకి రాజ్యాధికారం కలిగించిన మహనీయుడు మరియు ప్రతి తెలుగు వాడి హృదయంలో నిత్యం నీరాజనాలు అందుకుంటున్న కలియుగ ఆరాధ్య దైవం అన్న నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా సుమాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో కూచిపూడి గణేష్, తొండేపూ భరత్, లాకంసాని ఆదిత్య, కూచిపూడి నరేంద్ర, కూచిపూడి తేజ, తొండేపు వినోద్, పల్లే ప్రకాష్, పెనుగొండ బంగారు బాబు పేరూరు రమణ, పొలోతూ రాజు, రేగడమిల్లి పండు, కోడమంచిలి జాన్, ఇనాల గోపి, వీరమళ్ల బంగారు రాజు , కౌలూరి రాజు, అత్తిలి బంగారు బాబు తదితరులు అభిమానులు , నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# పరిశుభ్రత మన జీవన విధానంలో భాగం కావాలి

### గొల్లపూడిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం

### రోడ్లు ఊడ్చి చెత్తను క్లీన్ చేసిన ఎంపీ చిన్ని, కలెక్టర్ లక్ష్మీశ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 18 సూర్య న్యూస్ :** విజయవాడ రూరల్ మంచి ఆరోగ్యదాయక మైన జీవితానికి పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరి జీవితంలో పరిశుభ్రత భాగం కావాలని, తద్వారా మెరుగైన ఆరోగ్యంతో పది కాలాల పాటు సంతోషంగా జీవిస్తామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ 2025 కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , కలెక్టర్ లక్ష్మీశ , స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. రోడ్లను ఊడ్చి చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇకపై ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమ,నిర్వహించనున్నారన్నారు. ప్రజల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపైనే ఆధారపడి ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛ సంకల్పానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేయడం, అవశ్యమన్నారు.పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండామనల్ని మనం






కాపాడు కోగలుగుతామని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వీలైనంత వరకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్లే ఇటీవల బుడమేరుకు వరద జన నివాసాలపై మళ్లిందన్నారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు అందరూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామన్నారు. ఎన్నో కొత్త రకాల వైరస్ లు నేటి ప్రపంచంలో మానవాళికి సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో రోగనిరోధక శక్తిని మరింతపెంపొందించుకోవడానికి తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గూడపాటి పద్మశేఖర్ , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## రైతులు రీ సర్వే ప్రాజెక్టు ను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్ డి ఓ రామ్ మోహన్

### బాబు పాలనలో రీ సర్వే ప్రాజెక్టు రైతులకు ఓ వరం...అధ్యక్షుడు బెల్లంకొండ మురళి

**చిన్నగొట్టిగల్లు జనవరి 18 సూర్య న్యూస్** రైతులు రీ సర్వే ప్రాజెక్టు ను సద్వినియోగం చేసుకొని తమ భూములను సరిహద్దులుతో సంరక్షించుకుందామని ఆర్ డి ఓ రామ్ మోహన్ అన్నారు.శనివారం తహసీల్దార్ జనార్ధన్ రాజు ఆధ్వర్యంలో భాకారపేట సచివాలయం నందు రీ సర్వే ప్రాజెక్ట్ పై గ్రామ సభను నిర్వహించారు.ఈ సందర్బంగా ఐ ఓ ఎస్ కృపాకర్ మాట్లాడు తూ .బ్రిటీష్ వాళ్లు కేవలం పన్ను వసూలు చేసుకునేం దుకు అప్పట్లో భారతీయులకు కాగితాలపై రాసి ఇచ్చారు. ఆ ప్రకారం తమకు రాసి ఇచ్చిన భూమిలో రైతులు సాగు చేసుకుని పన్ను కట్టే వారన్నారు . జనాభా తక్కువ, భూమి ఎక్కువగా ఆ రోజుల్లో ఉన్నందున సాగు చేసుకునే వారికి కేటాయించిన భూములు పట్టా భూములు గాను, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూముల్లో కొన్నింటిని బంజరు భూములని, గ్రామాలు నిర్మించుకున్న చోట గ్రామ కంఠం భూములని, వాగుల వద్ద వాగు పోరంబోకు భూములు, చెరువు తొట్టు ప్రాంతాల్లోని భూములను చెరువు పోరంబోకు భూములు, దేవాలయాలకు కేటాయించిన భూములు దేవదాయ భూములుగా రికార్డుల్లో రాసుకున్నారన్నారు . కొన్ని చోట పశువుల బీళ్ల కింద రాశారు. వారు సర్వే చేసే సమయంలో భూములపై రైతులు లేకుంటే ఆ భూముల సర్వే నెంబర్ల వద్ద పెన్నుతో చుక్కలు పెట్టి వదిలేశారని వాటిని చుక్కల భూములుగా పిలిచేవారన్నారు . కొన్ని వివాదాల్లో ఉన్న భూములను 22ఎ భూములుగా విడగొట్టారన్నారు.



**కూటమి ప్రభుత్వం పై ప్రశంసలు...!** తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షుడుబెల్లంకొండ మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రీ సర్వే ప్రాజెక్టు రైతుల పాలిట ఒక వరమన్నారు.బ్రిటిష్ పాలనలో తప్పా మరే ప్రభుత్వ హయాంలో సాధ్యం కానీ రీ సర్వే కూటమి ప్రభుత్వం లోనే సాధ్యమైందన్నారు.కొంతమంది రైతులకు ల్యాండ్ టైటిల్ ఇచ్చిన తరువాత హైకోర్టుకు వెళ్లాలంటే సామాన్యుడికి సాధ్యమయ్యే పని కాదని, అందువల్ల ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేస్తానని చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు ప్రజలకు ఎన్నికల హామీగా ఇచ్చారన్నారు. కొంత మంది పేదల భూములు దోచుకుంటున్నారని, ఆ భూములు కూడా తిరిగి రైతులకు ఇప్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.చెప్పిన ప్రకారం ల్యాండ్ టైటిల్ చట్టాన్ని సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే .ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం రద్దు చేయడంతో కూటమి ప్రభుత్వం ప్రజాదరణ పొందుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాకరాపేట సర్పంచ్ బుల్లెట్ భూపాల్ మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం ఆర్ ఐ జానకిరామ్ వీఆర్వో మస్తాన్ ఎం ఎస్ గణేష్, వి ఎస్ రహంతుల్లా, సాదిక్ నవీన్, భవ్య మనోహర్ నాగేంద్ర హేమంత్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ సంక్షేమ పథకాలు...

# చిరస్థాయిగా నిలిచిపోతాయి

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట జనవరి18 సూర్య న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ చైతన్యం ఎన్టీఆర్ తోనే వచ్చిందని,ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పాలకులకు ఆదర్శ ప్రాయమని స్థానిక



ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం లో బంగారు కోట్ల సెంటర్ వద్ద నుండి భారీ బైక్ ర్యాలీతో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నందమూరి తారకరా మారావు విగ్రహానికి తెదేపా నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్స్ అందజేశారు. కాకాని నగరంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి మరియు తొర్రగుంటపాలెంలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్న క్యాంటీన్లో అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఉక్కు కళా వేదిక నందు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు సౌజన్యంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్న వితరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే నేడు దేశమంతా అమలవుతున్నాయి అన్నారు .పేదవాడి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చాలనే ఆలోచన చేసి వాటిని సమకూర్చిన మొదటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరలా ఎన్టీఆర్ ఆశయాలు అమలవుతున్నాయన్నారు.ఈ సందర్భంగా మనందరం అయన ఆశయ సాధనకు కృషి చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చిన్నబాబు,గింజుపల్లి రమేష్, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఎలమంచిలి రాఘవ, పద్మనాభుని కుటుంబరావు, దూళిపాళ్ల లక్ష్మణరావు, కట్టా వెంకట నరసింహారావు, ఏలూరి గోపాలరావు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకటరావు, సంగెపు బుజ్జిబాబు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, కర్ల జోజి మరియు నాయకులు కొల్లి మార్షల్ స్టాలిన్, గట్టిడి దుర్గాప్రసాద్, అట్లూరి వెంకటేశ్వరరావు, కళ్యాణం కృష్ణారావు, గుంజ ఏడుకొండలు, సయ్యద్ అన్వర్, కటికల అనిల్, మల్లెల కొండ, మెడక కోటేశ్వరరావు, మాలెంపాటి సురేష్, మారేపల్లి శౌరి, ముల్లపూడి అప్పారావు, షేక్ మదార్, సుంకర వెంకటాచారి, భోజరాజు, కుంచపర్తి నాగేశ్వరరావు, పునుగుపాటి పుల్లారావు, కోటగిరి సుధాకర్ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలు దిశలా చాటింది ఎన్టీఆరే


-అధ్యక్షుడు బెల్లంకొండ మురళి

### ఎన్టీఆర్ అంటే ఒక పేరు కాదు అది ఒక ప్రభంజనం -మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ

### ఎన్టీఆర్ ఏ రంగం లోనైనా రారాజే -క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్..ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు ఘన నివాళ్ళలు

**చిన్నగొట్టిగల్లు జనవరి 18 సూర్య న్యూస్:** తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుదిశలా చాటింది నందమూరి తారక రామారావు మాత్రమేనని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. శనివారం పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ ఆనాటి కేంద్రప్రభుత్వం నిరంకుశత్వ పాలనను వ్యతిరేకించి తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలలలోనే ముఖ్యమం త్రిగా అధికారాన్ని చేపట్టిన నందమూరి తారకరామారావు రాజకీయ చరిత్రకు ఒక సువర్ణ అధ్యయనమన్నారు. ప్రజలకు రీ కాల్ చేసే అధికారాన్ని కలిగి ఉండాలని, గంగా,కావేరి నదులను అనుసంధానం చేస్తూ, గ్రామాలలో స్వయం పరిపాలన అధికారాలను తీసుకొచ్చిన గొప్ప దార్శినీ యకూడని ఆయన ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. మండ ల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ కష్టజీవుల కన్నీళ్లు అనార్తుల ఆకలి బాధలనుంచి తెలుగుదేశం పార్టీ పుట్టుకొచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరికి కూడు, గూడు, బట్టను కల్పిస్తూ మహిళా అభ్యుదయానికి ఆస్తిలో సమాన హక్కును కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని వెల్లడించారు. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని తీసుకొచ్చి మహిళలకు విద్యను అందించిన ఒక వర్సిటీ అని అన్నారు.





ఎన్టీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పేదోళ్ల ఆకలి బాధలను తీర్చడానికి అన్నదానాలు చేపట్టిన ఆపద్బాంధవుడు అని కొనియాడారు. అప్పుడు, ఇప్పుడు,ఎప్పుడూ ఎన్టీఆర్ అంటే ఒక పేరు మాత్రమే కాదు గాని ఎన్టీఆర్ అంటే ఒక ప్రభంజనం అని అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ రాజకీయరంగంలో నైనా సినిమా రంగంలోనైనా ఎన్టీఆర్ కు మరెవ్వరు సాటే లేరన్నారు. ఏ రంగం లోనైనా ఎన్టీఆర్ రారాజు నే అని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.ఎన్టీఆర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయమన్నారు. నేడు కోటి మందికి పైగా సభ్యత్వాలు నమోదు చేసుకోవడం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమైంది అన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ అమర్ రహే హై అంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్, మున స్వామి నాయుడు,లాయర్ ముత్యాలు,ఆర్వి రమణారెడ్డి, మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం కృష్ణమూర్తి సర్పంచ్ నాగచంగమ నాయుడు, మాజీ సర్పంచ్ సహదేవ రెడ్డి రవీందర్ రెడ్డి,చోటా మస్తాన్, భావాజన్, రఫీ,చంద్రశేఖర్ రెడ్డి కుమారస్వామి రెడ్డి మౌలాలి, విజయశేఖర్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ సునీత దాము,వెంకటరత్నం లోకనాథం డిష్ మణి, మల్లికార్జున రెడ్డి, జెడి బాలాజీ ప్రతాపరెడ్డి, రమేష్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, అనంత చంద్రశేఖర్ గురుమూర్తి, గుంతాటి మురళి అమర్నాథ్ రెడ్డి,అంజి రెడ్డి, మైనారిటీ నాయకుడు హైదర్ వల్లి, రెడ్డప్ప రెడ్డి వెంకట నాగులు ముని రామ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఘనంగా ఆంధ్ర ఆరాధ్య దైవం వర్ధంతి సందర్భంగా

# ఎన్టీఆర్‌కు నివాళులు

**సోమందేపల్లి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు**

**సోమందేపల్లి జనవరి 18 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగ నిర్వహించిన తేదేపా






నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనంతరం టీడీపీ నాయకులు, మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్ర రాష్టంలో ప్రజలు సంతోషంగ ఉన్నారంటే కారణం తేదేపానే అన్నారు,నేటి కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఆధ్వర్యంలో ఏపి అభివృద్ధి బాటలో పయనిస్థోందని,స్థానిక మంత్రి సవిత చొరవతో పెనుకొండ అభివృద్ధి బాటలో నిలుస్తుందన్నారు, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా కూడా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు, అని పడిన కొనియాడారు.ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండలం కన్వీనర్ సిద్దలింగప్ప,హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్,తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సి.సి హరి దాస్,రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ డి.వి ఆంజనేయులు,చల్లాపల్లిరామకృష్ణ,సోమందేపల్లి మండల తేదేపా కార్యదర్శి సూర్యనారాయణ,మాజి ఎంపిటిసి కిష్టప్ప,పట్టణ అద్యక్షుడు వడ్డే సూరి,ఉపాద్యక్షుడు ఆకుల రమణ , నార్సంపల్లి నాగరాజు, నటరాజ్ ఆచారి,జనసేన రామాంజి,డిఆర్ సోమశేఖర్,డిలర్ తూముకుంట బాలు,బోగ్గు మోహన్ ,మద్దిలేటి, కూటమి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు ఘన నివాళులు


**ప్రొద్దుటూరు జనవరి 18 సూర్య న్యూస్** కారణజన్ముడు, యుగపురుషుడు, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి



తారకరామారావు 29 వ వర్ధంతిని పురష్కరించుకుని చలనచిత్రరంగానికి, తెలుగుజాతికి, తెలుగురాష్ట్రాలకు ఆ మహనీయుడు చేసిన సేవలు స్మరించుకుంటూ స్థానిక పొట్టిపాడు సర్కిల్ నందు శనివారం ఆయన విగ్రహానికి తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.గుర్రప్పయాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షులు సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, రాయలసీమ నందమూరి అభిమానసంఘాల అధ్యక్షులు సి.సిద్దయ్య, కడప పార్లమెంటరీ యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బినాసారి లక్ష్మీనరసింహా, కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), కాసారపు సూరి, జి.విమల్, పాతకోట శ్రీనివాసులరెడ్డి, దేశి గురివిరెడ్డి, ఆంజనేయులు,బి సీనియర్ నందమూరి అభిమానులు బిగంగల భాస్కరరెడ్డి, ప్రతాప్ రెడ్డి, తాళ్ళమాపురం మల్లికార్జున, అర్కటవేముల ఓబుళరెడ్డి, చంద్రశేఖర్, నంది భాస్కరరెడ్డిబి తదితరులు పాల్గొని జోహార్ ఎన్టీఆర్! ఎన్టీఆర్ అమర్ రహే!! నినాదాలతో నివాళులు అర్పించారు.

## పెన్నా సిమెంట్ మైనింగ్ విస్తరణ పై ప్రజా అభిప్రాయ సేకరణ





**మిర్యాలగూడ టౌన్ జనవరి18 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామంలో పెన్నా సిమెంట్ మైనింగ్ విస్తరణ పై నిర్వహించిన ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. వారు మాట్లాడుతూ మైనింగ్ విస్తరణపై మా మద్దతు ఉండాలంటే స్థానికులే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ కు ఘన నివాళులు ఆర్పించిన

# మండల తెదేపా నాయకులు

**పెనుకొండ జనవరి 18 సూర్య న్యూస్** యుగపురుషుడు,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా పెనుకొండ



పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు, ఎన్టీఆర్ చేసిన సేవలను టిడిపి నాయకులు కొనియాడారు, ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని నినదించారు. కోట్లాది హృదయాల్లో కొలువైన ఎన్టీఆర్ అందరికీ నిత్యస్ఫూర్తి. ఆయన వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి, ఆయన దేశానికి రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడిన టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగులూరు నారాయణ స్వామి,కేశవయ్య, రంగేపల్లి వెంకటరమణ, ముని మడుగు వెంకటరాముడు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు రాంపురం శ్రీనివాసులు,కోనాపురం నారాయణ స్వామి,రామలింగ , రఘు,జఫ్రుల్లాఖాన్,లక్ష్మి నారాయణ రెడ్డి,సూర్యనారాయణ, త్రివేంద్ర నాయుడు బాబుల్ రెడ్డి , షౌకత్ సుబ్రహ్మణ్యం పులుగూర శ్రీనివాసులు మంజు లక్ష్మి దేవమ్మ, నజీర్,షమూన్, సలీం,, చిన్న రాయుడు సోము బాబిరెడ్డి గోపాల్ సాయి రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రతి నెల మూడో శనివారం కు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ఆత్రేయపురం జనవరి 18 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని








తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలో జరిగిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు.అనంతరం కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో సత్యానందరావు పాల్గొని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.నేడు కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు.రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారులు వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వాములు అవుతున్నారని వారితో పాటు ప్రజలంతా ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సత్యానందరావు పిలుపునిచ్చారు. 12 నెలలకు సంబంధించి జనవరి నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ కార్యక్రమం నేడు నిర్వహించుకుంటున్నారు.అలాగే ఫిబ్రవరి నెలలో మూడవ శనివారం నాడు సోర్సు-రిసోర్సు థీమ్ తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ %-% ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను , ఏప్రిల్ లో ఇ-చెక్ థీమ్ తోను, మే లో నీరు-మీరు థీమ్ తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టు లో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్ %డ% కమ్యునిటీ హైజిన్ థీమ్ తోను మరియు డిశంబరు మాసంలో అపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మనందరి సమష్టి కృషితో స్వచ్ఛ కొత్తపేట కోసం అందరూ నడుం బిగించాలని కోరారు.స్వచ్ఛ కొత్తపేట లక్ష్యం కోసం చేపట్టాల్సిన పనులు,చర్యలు కోసం కృషి చేస్తానని ఇందుకోసం అందరూ మద్దతు తెలపాలని సత్యానందరావు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,బండారు సంజీవ్, కంఠంశెట్టి శ్రీనివాస్,గుత్తుల రాంబాబు, ముదునూరి వెంకటరాజు,బూసి జయలక్ష్మి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**పేదల సంక్షేమానికి ఆద్యుడు అన్న ఎన్టీఆర్ ..మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**

**మైలవరం నియోజకవర్గంలో వాడ వాడల అన్న ఎన్టీఆర్ వర్ధంతి**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 18 సూర్య న్యూస్ :** మైలవరం నియోజకవర్గంలో ఇబ్రహీంపట్నం మండలంలో కొటికలపూడి, గుంటుపల్లి, రెడ్డిగూడెం మైలవరంలో, లంక





సతీష్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పేదల సంక్షేమానికి ఆద్యుడు అన్న ఎన్టీఆర్ గారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. రెడ్డిగూడెంలో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ అమరుడైనప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన అమలు చేసిన సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు.తొలుత స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతను అందరూ పాటించాలని పిలుపునిచ్చారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయవద్దన్నారు. ఎవరికి వారు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల మొక్కలను కాల్చేశారు





**దేవనకొండ జనవరి 18 సూర్య న్యూస్:** మండల పరిధిలోని నల్లచెల్లిమిల గ్రామ రెవెన్యూలో మారెప్పకు చెందిన 3 ఎకరాల పండ్ల తోటకు దుండగులు నిప్పు పెట్టారు. రూ.18 లక్షలు అప్పుచేసి జామ, మామిడి, నారింజ, నిమ్మ, టెంకాయ, ఉసిరి మొక్కలు మొత్తం 1,250 నాటానని, అందులో దాదాపు 825 మొక్కలు కాలిపోయాయని బాధితుడు వాపోయాడు.ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాకు తగు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా వారు కోరారు.

### స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా

# ఘన నివాళులు అర్పించిన ఎన్ఎండి.ఫిరోజ్

**నంద్యాల జనవరి 18 సూర్య న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నంద్యాలలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఆవరణలో





అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్ ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా ఎన్ ఎం డి. ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని, కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని అన్నారుబడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది ఎన్టీఆర్.పేదలకు ఆహారభద్రత నివాస భద్రత కట్టుకోడానికి మంచి వస్త్రం అందించిన సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్. నేడు ఆ మహా నాయకుడు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నానని ఎన్ ఎం డి.ఫిరోజ్ తెలిపారుఅనంతరం తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం నందు స్వర్గీయ ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తుగా మెగా రక్తదానం శిబిరం నిర్వహించడంతో పెద్ద ఎత్తున నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు రక్తదానం చేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి దూదేకుల కార్పొరేషన్ డాక్టర్ బాబన్ నంద్యాల తెలుగుదేశం పార్టీ వార్డు ఇంచార్జ్ లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**యాడికి జనవరి 18 సూర్య న్యూస్** మండలంలోని నారాయణస్వామి కాలనీలో నివసిస్తున్న ఉక్కిసల నారాయణమ్మ శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడం



జరిగింది. మృతురాలికి ఒక కొడుకు మాత్రమే ఉండడం అంత్యక్రియల కార్యక్రమం చేయడానికి బంధువులెవరు లేకపోవడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు వారి ఇంటి వద్దకు వెళ్లి ఉక్కిసల నారాయణమ్మ అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. పిలిచిన వెంటనే ఆత్మ బంధువుల లాగా వచ్చి అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేసినందుకు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులకు నారాయణమ్మ కొడుకు ఉక్కిసల రాజేష్ కృతజ్ఞతలు తెలియజేశాడు..ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, సాకరే శంకరప్ప, టీ. లక్ష్మీకాంతమ్మ పాల్గొనడం జరిగింది.

### తెలుగువారి కీర్తిని ప్రపంచ స్థాయికి వ్యాపింప చేసిన వ్యక్తి

# నందమూరి తారక రామారావు...నల్లమిల్లి







**బిక్కవోలు 18 జనవరి సూర్య న్యూస్:**
అనపర్తి నియోజకవర్గం లోనే నాలుగు మండలాలలోనూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముందుగా పలు మండలాలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం పేదవారికి రోగులకు పాలు పండ్లు తదితర పౌష్టికాహారాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి కీర్తిని ప్రపంచ స్థాయికి వ్యాపింపజేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఆయన నట జీవితంలో మరియు రాజకీయ జీవితంలోను మకుటం లేని మహారాజు అని పేదవారికి కిలో రూపాయికి బియ్యం అందించిన తొలి నాయకుడు ఆయనే అని ప్రతి ఒక్క రూ ఆయన్ని ఆదర్శంగా తీర్చుకుని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నా లుగు మండలాలకు చెందిన ఎన్డిఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సూర్య



## వెలుగొట్ల కుటుంబాన్ని పరామర్శించిన వంటిపల్లి పాపారావు

**రావులపాలెం జనవరి 18సూర్య న్యూస్ :** వెలుగొట్ల కుటుంబాన్ని వట్టిపల్లి పాపారావు పరామర్శించారు. మండలం పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉప



సర్పంచ్ స్వర్గీయ వెలుగొట్ల భీమేశ్వరావు సతీమణి వెలుగొట్ల పద్మావతి ఇటీవల కాలం చేయడంతో కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు శనివారం నాడు కొత్తసెంటర్లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు పద్మావతి చిత్రపటానికి పాపారావు నివాళులు అర్పించి ఆమె కుమారులైన వెలుగొట్ల సుబ్బారావు.వెలుగొట్ల రామకృష్ణలను ఆయన పరామర్శించారు.

## స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్

**ఆలూరు జనవరి 18 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని



ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో వీరభద్ర గౌడ్ ఆలూరు అంబేద్కర్ సర్కిల్, బస్టాండ్ సెంటర్ కూరగాయల మార్కెట్ దగ్గర రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.నెలకొకసారి స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.నేడు కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు.రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారులు వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వాములు అవుతున్నారని వారితో పాటు ప్రజలంతా ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వీరభద్ర గౌడ్ పిలుపునిచ్చారు. 12 నెలలకు సంబంధించి జనవరి నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ కార్యక్రమం నేడు నిర్వహించుకుంటున్నారు.అలాగే ఫిబ్రవరి నెలలో మూడవ శనివారం నాడు సోర్సు-రిసోర్సు థీమ్ తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ %-% ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను , ఏప్రిల్ లో ఇ-చెక్ థీమ్ తోను, మే లో నీరు-మీరు థీమ్ తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టు లో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్ మరియు కమ్యూనిటీ హైజిన్ థీమ్ తోను మరియు డిశంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మనందరి సమష్టి కృషితో స్వచ్ఛ ఆలూరు కోసం అందరూ నడుం బిగించాలని కోరారు.స్వచ్ఛ ఆలూరు లక్ష్యం కోసం చేపట్టాల్సిన పనులు,చర్యలు కోసం కృషి చేస్తానని ఇందుకోసం అందరూ మద్దతు తెలపాలని వీరభద్ర గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎల్పిఓ వీరభద్రప్ప మండల కన్వీనర్ అశోక్ యాదవ్,కొమ్ము రామాంజనేయులు, గోనెహాల్ రమేష్,మీసేవ రాము, అరికెర ఆంజనేయులు, ఈరన్న,వన్నూరు వలి బెట్టింగ్ రాజు రంగయ్య, మెకానిక్ వీరేశ్ పార్టీ కార్యకర్తలు నాయకులు బి వి జి టీం ఆసుపత్రి సిబ్బంది సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## తెలుగు నేలలో నవశకానికి నాంది పలికిన ఎన్టీఆర్

**దేవనకొండ జనవరి 18 సూర్య న్యూస్:** టీడీపీ వ్యవస్థాపకుడు,మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ వర్ధంతి



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, సుభాన్ మాట్లాడుతూ తెలుగు రాజకీయాలతోపాటు దేశ రాజకీయాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్రవేశారన్నారు.నందమూరి తారక రామారావు సినిమాల్లో ఎవరికీ సాధ్యం కానీ రికార్డులను నెలకొల్పారని. అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే సృష్టించి 13 యేళ్ల రాజకీయ జీవితంలో 4 సార్లు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారని వారు పేర్కొన్నారు. 1983, 1984, 1985 వరుసగా మూడేళ్లు ఆంధ్ర ప్రదేశ్‌గా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని. ఎన్టీఆర్ రావడంతో రాజకీయాల్లో సినీ నటులకు విలువ పెరిగిందన్నారు.ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని. తెలుగు దేశం పార్టీ అధినేతగా చైతన్య రథంపై ఆయన చేసిన యాత్రసంచలనం సృష్టించిందన్నారు. ఎన్టీఆర్ ప్రసంగాల్లో తొలి పలుకులనువారు స్మరించుకున్నారు. తెలుగు జనతకు వందనం.. తెలుగు యువతకు అభివందనం.. తెలుగు మమతకు అభినందనం.. తెలుగు జాతికి శుభాభివందనం' అనే మాటలు తెలుగోడి సత్తాను జగమంతా చాటిందని గుర్తు చేస్తూ హాజరైన టిడిపి నాయకులకు కార్యకర్తలకు వివరించారు. 1982లో తెలుగు దేశం పార్టీ పేరుతో పార్టీని స్థాపించి 1983లో తెలుగు నేలపై మొట్టమొదటి కాంగ్రెసేతర సీఎంగా ఎన్నికై ఉమ్మడి ఏపీలో నవశఖానికి నాంది పలికారని పేర్కొన్నారు.కార్యక్రమంలో కప్పట్రాల్ల మల్లికార్జున, భాస్కర్, మలకన్న, పిండం చాంద్ , నాగేశ్వరరావు, మాల బండ్లయ్య, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి సిటీ 31వ డివిజన్లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 18సూర్య న్యూస్:** అన్నపూర్ణమ్మపేటలో స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజమండ్రి సిటీ



ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. కాగా ఇదే ప్రాంతంలో ఇదే ఎన్టీఆర్ విగ్రహాన్ని గత వైకాపా పాలనలో ఏర్పాటు చేయగా బలవంతంగా రాత్రికి రాత్రి తొలగించడం జరిగింది. ఆ సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ త్వరలోనే మన ప్రభుత్వం వస్తుంది... సగర్వంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం కాస్త ఓపిగ్గా ఉండాలని ఆనాడు వాసు పిలునిచ్చారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం అదే స్థానంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఈ రోజు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాడు ఒక్కడై స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**ఎన్టీఆర్ చిరస్మరణీయుడు : ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్,బ్రెడ్ పంపిణీ**

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు,జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి**







**ఆత్రేయపురం జనవరి 18సూర్య న్యూస్ :** తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం పోరాడిన ఎన్టీఆర్ నాడు ఒక్కడై స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు కోటికి పైగా సభ్యత్వాలతో తెలుగుదేశం కుటుంబం ఏర్పడిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే సత్యానందరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే ఒక సంచలనం అని పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే తెలుగు ప్రజలు మన్ననలు పొంది ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యి సంచలనం సృష్టించి పాలనలో పెను మార్పులు తీసుకొచ్చారన్నారు.ఆనాటి భూస్వామ్య వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు.సామాన్యుడు రాజకీయాల్లోకి వచ్చాడంటే అది ఎన్టీఆర్ చలవే అని తెలిపారు.ప్రజలకు ఎన్టీఆర్ అందించిన సేవలు,నాటి పథకాలే నేడు ప్రజలకు అందుతున్న పథకాలని సత్యానందరావు కొనియాడారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్రూట్స్,బ్రెడ్ పంపిణీ...** ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి తో కలిసి రోగులకు బ్రెడ్,ఫ్రూట్స్ పంపిణీ చేశారు.రక్తదాన శిబిరానికి ప్రారంభించిన ఎమ్మెల్యే,రెడ్డి అనంత కుమారి,యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు రెడ్డి అనంత కుమారి కలసి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని సత్యానందరావు అభినందించారు.దాతలకు ఫ్రూట్స్ మేమెంటోలను అందజేశారు.అనంతరం

**దుప్పట్లు పంపిణీ అన్నదానం..** పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కొత్తపేట పంచాయితీ ఆవరణలో వృద్ధులకు ఎమ్మెల్యే సత్యానందరావు,యువ నాయకులు బండారు సంజీవ్ దుపట్లను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని సత్యానందరావు ప్రారంభించి భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,చిలువూరి సతీష్ రాజు,కరుటూరి నరసింహారావు, కంఠంశెట్టి శ్రీనివాస్,గుత్తుల పట్టాభి, ముదునూరి వెంకటరాజు,బూసి జయలక్ష్మి భాస్కరరావు కూటమి నాయకులు,తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**హొళగుంద జనవరి 18 సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక హొళగుంద తాసిల్దార్ కార్యాలయం నందు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చల్వాది రంగమ్మ



మరియు తనయుడు చలువాది పంపాపతి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని తహసిల్దారు సతీష్ కుమార్ ,ఎంపీడీవో విజయ లలిత, ఈవోపీఆర్డి చక్రవర్తి, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ నేతృత్వంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిశుభ్రతా సిబ్బంది కలిసి తాసిల్దారు కార్యాలయ ఆవరణంలో చెత్తాచెదారాన్ని ఊడ్చి పరిశుభ్రం చేశారు. అనంతరం ఎంపీడీవో విజయ లలిత, తాసిల్దారు సతీష్, ఈవోపీఆర్డి చక్రవర్తి, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా ప్రతి నెల ఇప్పటినుండి ప్రతి 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నదే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను ప్రజలు అధికారులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రహల్లాద ,నాగరాజు, దామోదర్, సురంజి, వీఆర్ఏ లో మల్లయ్య, సిద్దలింగ, మౌలాలి, తెదేపా సీనియర్ నాయకులు ఊలూరు కాడప్ప, పంచాయతీ పారిశుధ్య కార్మికులు హనుమంతు, వీరేష్ ,ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్, రిమాండ్

**పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య వెల్లడి**

**చిప్పగిరి జనవరి 18 సూర్య న్యూస్** మండలంలోని బంటనహళ్ గ్రామంలో కాజీపురం రామాంజనేయులు హత్య కేసులో ప్రధాన నిందితులు తలారి సురేష్, కృష్ణమూర్తి, తోపాటు



మరో ఐదు మంది ముద్దాయిలను శనివారం అరెస్టు చేసినట్లు, పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య విలేకరులకు తెలిపారు. శనివారం చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట చలపతి, స్థానిక ఎస్సై సతీష్ కుమార్, ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి నిందితులను మీడియా ముందు హాజరపరిచారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకట రామయ్య మాట్లాడుతూ, ఈ నెల 12 వ తారీకున బంటనహళ్ గ్రామంలో దారికి రాళ్లు అడ్డు పెట్టారని, తలారి సురేష్, కాజీపురం రామాంజనేయులు గొడవ కు దిగి కాజిపురం రామాంజినేయులు,తలారి సురేష్ ను చెప్పులతో కొట్టారని మనస్థాపం చెందిన తలారి సురేష్, 13వ తారీఖున రామాంజనేయులు ఇంటిపై తన బంధువులతో కలిసి గునపం,పారలు, వేటకోడవలతో, దాడి చేయడంతో తలకు తీవ్రంగా గాయలయ్యాయి. చికిత్స నిమిత్తం గుంతకల్ ఆసుపత్రి కి తరలించగా కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళాలి అని తెలపడంతో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స కు వెళ్లారు. చికిత్స పొందుతూ ఈ నెల 16 తారీకున ఉదయం 11 గంటల సమయంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కాజీపురం రామాంజనేయులు మృతి చెందినట్లు డిఎస్పి తెలియజేశారు. దీంతో ముద్దాయిలు ఏడు మందిపై హత్య కేసు నమోదు చేశామన్నారు. శనివారం ఉదయం బంటనహళ్,గుమ్మనూరు రైల్ గేటు వద్ద ముద్దాయిలను ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట చలపతి, చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్, సిబ్బంది అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకువచ్చినట్లు తెలిపారు. ముద్దాయిలను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ లో ఖాదర్ భాష, సుబ్రహ్మణ్యం, మహబూబ్ బాషా, కానిస్టేబుల్ లు, గురు, తిప్పన్న, రామోజీ, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ అంబేద్కర్ కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు

**రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి/ గోకవరం జనవరి 18 సూర్య న్యూస్:** దళితులకు ఏ కష్టం వచ్చినా వారికి ఎల్లప్పుడూ అండగా



ఉంటానని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని, స్థానిక న్యూ అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీల నిర్వహణకు 25,000 వేల రూపాయల నగదును కంబాల శ్రీనివాసరావు నిర్వాహకులకు అందజేశారు. సర్వమత సామరస్యం ప్రతిబింబించేలా హిందూ, క్రిస్టియన్, ముస్లిం అన్ని వర్గాలకు చెందిన 48 మంది ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవత్వం అనేది రాజకీయ పార్టీలు, కుల మతాలకన్నా ఎంతో గొప్పదన్నారు. భగవంతుడు అంటే మతం కాదని, జీవన విధానం అన్నారు. కొంతమంది దుర్మార్గులు మన మధ్య మతం అనే చిచ్చుపెట్టి విడదీయాలని చూస్తున్నారని, నేను మానవత్వానికే మొదటి ప్రాధాన్యం ఇస్తాన్నన్నారు. దళితులకు ఏ సాయం కావాలన్న లేదనకుండా చేస్తున్నానన్నారు. దళితులకు కష్టమొస్తే ఆదుకునే వ్యక్తిగా కంబాల శ్రీనివాసరావు ఎప్పుడు మీకు తోడుగా ఉంటారన్నారు. మానవత్వమే ముఖ్యమని నమ్మి ఈ రోజు చాలామంది యువత, తనతో పాటు కలిసి భారతీయ జనతా



పార్టీలోకి రావడం జరిగిందన్నారు. మనిషి మంచోడైతే చాలు పార్టీ ఏమైనా గానీ అతని కూడా నడవొచ్చు అనే గొప్ప భావనను గోకవరం గ్రామం నుంచి తాను తీసుకువచ్చానన్నారు. భవిష్యత్తులో దళితులకు ఏ ఆపద వచ్చిన కంబాల శ్రీనివాసరావు అనే వ్యక్తి తమకు అండగా ఉన్నాడనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మన సాంప్రదాయాలు సంస్కృతులను మర్చిపోకుండా పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ, దళిత నాయకులు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని కంబాల శ్రీనివాసరావుకి తెలపగా మీకు నేనున్నాను కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించాలని, దళితవాడలోని అన్ని కాలనీల్లో కూడా ముగ్గుల పోటీలు నిర్వహించి , ప్రతి మహిళల్లో కూడా ఆనందం వెల్లువిరవాలని దానికి ఏం కావలసిన నేను చేయడానికి సిద్ధంగా ఉన్నానని భరోసా కల్పించారన్నారు. దళితులంటే ఆయనకు ఎంతో అభిమానమని, దళితులకు ఏ కష్టం, బాధ వచ్చినా తన సొంత కుటుంబంగా భావించి వారి కష్టాన్ని తీరుస్తున్నారన్నారు. ఏ అధికారం, హోదా లేకపోయినా ప్రతినెల నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసి వారి ఆకలి తీరుస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి కంబాల శ్రీనివాసరావు మాత్రమేనని కొనియాడారు.



అనంతరం యువకులు, మాట్లాడుతూ మా కాలనీలో ముగ్గులు పోటీలు నిర్వహించుకుంటున్నామని కంబాల శ్రీనివాసరావుకి తెలపగా తక్షణమే స్పందించిన ఆయన పోటీలు ఘనంగా నిర్వహించుకోమని, ఇందుకు గాను 25,000 వేల రూపాయలను నగదు ఇవ్వడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే సహాయం చేసే గొప్పగుణం ఒక కంబాల శ్రీనివాసరావుకి మాత్రమే ఉందన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత బల్ల స్వప్నకి 5,000 వేలు, రెండవ విజేత మందపాటి స్నేహకు 3000 వేలు, మూడోవ విజేత లింగాల మేఘనకు 2000 వేలు, నాలుగోవ విజేత గాలి ప్రమీల 1000 రూపాయలు నగదు మరో కొంతమంది విజేతలకు బహుమతులను కంబాల శ్రీనివాసరావు అందజేశారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, ఉంగరాల ఆది విష్ణు, బత్తుల నానాజీ, మంగరాజు, పద్దరాజు, మందపాటి సతీష్, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.